# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 05, జనవరి 2026 16 పేజీలు





2వ పేజీలో...

## బీఆర్ఎస్ అప్పుల పాలన.. కాంగ్రెస్ ప్రజా పాలన

**ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసిన బీజేపీ**

**పెద్దపల్లి అభివృద్ధికి రూ.4,500 కోట్ల నిధులు**

గోదావరిఖని, ప్రభాతవార్త

మంచి ఆదాయం ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఆరోపించారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం





2 లో..




**పక్కా రూల్స్ కొందరికే**

**టాక్స్‌లు గోవిందా**

**అధికారుల అలసత్వం**

**ప్రభుత్వ ఖజానాకు కన్నం**

# ప్రత్యేకం వారికి మాత్రమే

కరీంనగర్ కార్పొరేషన్ గా ఏర్పడిన తర్వాత ఊహించని విధంగా పెరిగిన అవకాశాలు,వచ్చిన మార్పులు సామాన్యుల నుండి బడా బాబుల వరకు ఎందరినో అందాలలు ఎక్కించిందనే చర్చ కొనసాగుతుంది.ఇవే అవకాశాలను వాడుకొని నగరాన్ని అభివృద్ధి పథంలో నడపాల్సిన అధికారులు మాత్రం స్వంత లాభం మాత్రం చూసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి... ఇప్పటికే మేము కార్పొరేషన్ ఖజానాను 100 కోట్లకు పెంచాం అని గొప్పలు చెప్పుంటున్న అధికారులు, దాదాపు 500 కోట్లు ఉండాల్సిన పన్ను వసూళ్లు, ఇతర మార్గాల్లో రావాల్సిన ఆదాయాలను ఎందుకు 100 కోట్ల దగ్గరే ఆపారో వారికే తెలియాలి ప్రశ్నలు సామాన్య ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త

**పన్ను ఇంతేనా:**

టాక్స్ లు వసూలు చెయ్యాల్సిన మున్సిపల్ విభాగాల గురించి మాట్లాడితే చాలు... మేమే వసూలు చేస్తున్నాం, మేము లేకుంటే ఖజానా ఈ మాత్రం కూడా ఉండదు అని చెప్పుకోవడం వారికి పరిపాటి అనేది సామాన్య ప్రజలకు కూడా తెలిసిన విషయమే.. ఎవరైనా ఫిర్యాదు చేస్తేనో, లేక సకాలంలో సంభావనలు రాకపోతేనో మాత్రమే మున్సిపల్ రెవెన్యూ అధికారులు ముందుకు కదులుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.గంజాయి వనంలో తులసి మొక్కల్లా అక్కడక్కడా నిజాయితీ గల అధికారులు ఉన్నా, పై వారి అక్షింతల కారణంగా నాకెందుకులే అనే అలసత్వం వారిని కూడా పట్టి పీడిస్తుందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఒకే ప్రాంతంలో ఉన్న ఒక్కో ఇంటికి ఒక్కో విధమైన పన్ను విధానం అమలు చేసే అధికారులు, దశాబ్ద కాలంగా ఇంటి పన్ను వసూలు చేయని ఇంటికి, మేము మాత్రం ఏం చేయగలం అని చెప్పడం గమనార్హం.. ఎవరు చేసుకున్న



2 లో..

## కమ్మేస్తున్న.. కల్తీ మద్యం

**విలువైన స్కాచ్ బాటిళ్లలో చీప్, మీడియం లిక్కర్ మిక్స్**

**సీల్-మూతలు మార్చి దర్జాగా దందా**

**రామగుండం కేంద్రంగా అక్రమ వ్యాపారం**

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని కల్తీ మద్యం దందా యథేచ్ఛగా సాగుతోంది. ఖరీదైన స్కాచ్ బాటిళ్లను కవర్‌గా చేసుకుని చీప్, మీడియం లిక్కర్‌ను కలిపి వినియోగదారుల ప్రాణాలతో ఆటలాడుతున్న మద్యం మాఫియా రెచ్చిపోతోంది. బాటిల్ సీల్, మూతలు తొలగించి లోపల మందును మార్చి మళ్లీ ప్యాక్ చేసి మార్కెట్‌లోకి వదులుతున్నా.. ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలు చోద్యం చూస్తున్నాయన్న



2 లో..

## మాజీ సిఎం కేసీఆర్ స్వార్థ నిర్ణయాల వల్లే రాష్ట్రానికి తీరని నష్టం

**-ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

మాజీ సిఎం కేసీఆర్ స్వార్థ నిర్ణయాల వల్లే రాష్ట్రానికి తీరని నష్టం వాటిల్లిందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం పేర్కొన్నారు. ఆదివారం హుజురాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తూ గత పదేళ్ల కాలంలో నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో ప్రజలను కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. లక్ష కోట్ల రూపాయల భారీ వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసమేనని కోదండరాం విమర్శించారు. ప్రభుత్వ అసమర్థత, అవినీతి వల్లే ప్రాజెక్టు కట్టిన కొద్దిరోజులకే కూలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల పేరిట భారీగా

## ప్రత్యేకం వారికి మాత్రమే

**(మొదటి పేజీ తరువాయి..)**

పుణ్యమో ఉన్నత స్థాయి అధికారులు అయినా సమాధానం చెపుతారా అంటే కష్టమే అనే మాటలు సామాన్య జనానికే కాదు, సాక్షాత్తు కార్పొరేషన్ ఉద్యోగుల్లోనే ఉండడం కొసమెరుపు..ఒక్కో భవన నిర్మాణాన్ని కొలిచి,గుర్తించి పన్నులు వసూలు చేయాల్సి ఉంటుంది.కానీ నిబంధనలు అమలవుతున్నట్లు కనుచూపు మేరలో కనిపించడం లేదు అనే విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి..

**ఖజానాకు కన్నం:**

ఇంటి పన్నులు వసూలు చేసే రెవెన్యూ విభాగం, నల్లా బిల్లులు చూసే ఇంజనీరింగ్ విభాగం, అక్రమ కట్టడాల విషయం చూసే టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు కలిసి కట్టుగా పని చేస్తే ప్రభుత్వ ఖజానాకు గండి పడే అవకాశం చాలా తక్కువ ఉంటుందనే విషయం విదితమే.సామాన్య ప్రజలకు అభివృద్ధికి సహకరించండి అని సూచించే అధికారుల తీరు గురివింద గింజ సామెతను గుర్తు చేస్తుందనటంలో ఎలాంటి శషబిషలు అక్కర్లేదేమో... వారు నిజాయితీగా ఉండి, సామాన్య జనాలకు నీతులు చెప్పాల్సిన అధికారుల వ్యవహారం పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగిన చందంగానే ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎలాంటి టాక్స్ వసూలు చేయాలన్నా ముందు ప్రజాప్రతినిధుల ఇంటి పన్ను, నల్లా పన్ను, అక్రమ కట్టడాల విషయం చూడాల్సి వస్తుందేమో అని ఆలోచిస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి.కాని అధికారులు ప్రజాసేవ మరిచి, ఎప్పుడైతే కొంతమంది సేవకు ప్రాముఖ్యత ఇస్తున్నారో అప్పటి నుండి ఖజానాకు కన్నం పడుతుందనేది కాదనలేని, కఠినమైన సత్యం అనే విమర్శలు లేకపోలేదు.

**అవకాశవాదుల అలసత్వం:**

అవకాశం ఉంది కాబట్టే మోసం చేస్తున్నాం అంటూ, తాము చేసే పని గొప్పది అని అనుకుంటున్న సదరు అవకాశవాదులు, వారికి బాధ కలిగినప్పుడు మాత్రం గగ్గోలు పెట్టడం విచిత్రం మరి. ఇంటి పన్ను కట్టకుండా దశాబ్ద కాలంగా వాణిజ్యం నిర్వహిస్తున్న సదరు యజమాని విషయం రెవెన్యూ అధికారులకు తెలియదా అంటే, కచ్చితంగా వారికి తెలుసు అనే సమాధానం అధికారులే చెపుతున్నారు, వారి ముందు ఉన్న రికార్డులే చెబుతుంటాయి.మరి ఇంటి పన్ను వసూలు ఎందుకు చేయడం లేదు అంటే నిబంధనలు అనుకూలంగా లేవు అనే వితండ వాదన అర్థం కాని బ్రహ్మ రహస్యంగానే ఉంటుందనే చెప్పవచ్చు.ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు కలిసి జట్టుగా పని చేసి,ముందు నగరంలో ఉన్న కొంతమంది ప్రముఖుల ఇండ్ల పన్నులు విషయం తేలిస్తే, ప్రజలు తమంతట తాముగా నగర అభివృద్ధికి తోడ్పడతారనటంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు చర్చా జరుగుతుంది.కానీ కొంతమంది అడుగులకు మడుగులు ఒత్తుతూ వారిని వదులుతూ, ప్రజలను మాత్రమే ఇబ్బందులకు గురిచేస్తాం అనే ఆలోచన ధోరణి అధికారులు మార్చుకోవాలని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు కలసికట్టుగా పని చేసి, ప్రజలు స్వచ్ఛందంగా వారికి సహకరించేలా వ్యవహరిస్తారని ఆశించడం అతిపెద్ద సాహసం అయినా ఆశించక తప్పదు అనే చెప్పుకోవచ్చు..

## కమ్మేస్తున్న కల్తీ మద్యం!

**(మొదటి పేజీ తరువాయి..)**

విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ అక్రమ దందాకు పక్క రాష్ట్రాల నుంచి ప్రత్యేక బ్యాచ్‌లను రంగంలోకి దింపుతున్నట్లు సమాచారం. మద్యం బాటిళ్ల సీల్ తీసి, లోపల తక్కువ ధర మద్యం కలిపి, మళ్లీ సీల్ వేసే పనిలో నిపుణులైన గ్యాంగ్‌లు రామగుండం పరిసరాల్లో తిష్టవేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పేరున్న స్కాచ్ బ్రాండ్‌ల బాటిళ్లనే లక్ష్యంగా చేసుకుని వినియోగదారులను మోసం చేస్తున్నారు

**బెల్ట్ దుకాణాలు, బార్లే ప్రధాన అడ్డాలు**

ఈ కల్తీ మద్యం ప్రధానంగా బెల్ట్ దుకాణాలు, బార్ల ద్వారా జోరుగా విక్రయమవుతోంది. "బ్రాండెడ్ మద్యం" పేరుతో అధిక ధర వసూలు చేస్తూ, లోపల మాత్రం నాణ్యత లేని లిక్కర్ అందిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రాత్రి వేళల్లో ఈ లావాదేవీలు మరింత ఉద్ధృతంగా జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రాణాలకు ముప్పు.. ఆరోగ్యంపై ప్రభావంకల్తీ మద్యం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. తలనొప్పి, వాంతులు, కాలేయ సమస్యలతో పాటు ప్రాణాపాయం కూడా పొంచి ఉందని చెబుతున్నారు. అయినా సంబంధిత శాఖలు కఠిన చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

**ఎక్సైజ్–ఎన్‌ఫోర్స్‌మెంట్ వైఫల్యం?**

ఇంత పెద్ద స్థాయిలో దందా సాగుతున్నా ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖల తనిఖీలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ వ్యాపారులకు అడ్డుకట్ట వేయడంలో అధికారులు విఫలమవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రామగుండం కేంద్రంగా విస్తరిస్తున్న ఈ కల్తీ మద్యం మాఫియాపై తక్షణమే ప్రత్యేక దాడులు నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వం స్పందించి కఠిన చర్యలు తీసుకోకపోతే, ఈ కల్తీ మద్యం దందా మరింత విస్తరించి సామాన్యుల ప్రాణాలకే ముప్పుగా మారే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది...

## మాజీ సిఎం కేసీఆర్ స్వార్థ నిర్ణయాల వల్లే రాష్ట్రానికి తీరని నష్టం

**(మొదటి పేజీ తరువాయి..)**

నిధులను మళ్లించడం వల్లే ఇతర ప్రజా సంక్షేమ పథకాలకు నిధుల కొరత ఏర్పడిందని ఆయన ధ్వజమెత్తారు.

**– కృష్ణా జలాల వాటాపై కేసీఆర్ నిర్లక్ష్యం....**

కృష్ణా నది జలాల విషయంలో గత ప్రభుత్వం సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్ల నేడు తెలంగాణ తన వాటా కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోందని కోదండరాం అన్నారు.

జూరాలలో కట్టాల్సిన ప్రాజెక్టును శ్రీశైలం దగ్గరకు మార్చడం వల్ల ప్రభుత్వానికి ఆర్థికంగా భారీ నష్టం వాటిల్లింది. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు స్థల మార్పిడి వెనుక ఉన్న నిధుల దుర్వినియోగంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని అన్నారు. ఆంధ్ర ప్రాంతానికి లబ్ధి చేకూర్చేలా గత ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన విమర్శించారు.

**– మిషన్ భగీరథ అవినీతిపై చర్యలు తీసుకోవాలి...**

మిషన్ భగీరథ పనుల్లో జరిగిన అవినీతిపై ప్రభుత్వం సమగ్ర చర్చ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అవసరం లేని చోట కూడా పాత నిర్మాణాలను కూల్చి కొత్తవి కట్టడం నిధుల దుర్వినియోగానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. నీటి వాటాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో అర్థవంతమైన చర్చ చేయడం ఆహ్వానించదగ్గ పరిణామమని కోదండరాం పేర్కొన్నారు. అయితే ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులోనూ ఇవే తప్పులు పునరావృతమయ్యే ప్రమాదం ఉందని, తక్షణమే విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## బీఆర్ఎస్ అప్పుల పాలన.. కాంగ్రెస్ ప్రజా పాలన

**(మొదటి పేజీ తరువాయి..)**

నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ప్రజాపాలన అందిస్తున్నారని స్పష్టం చేశారు.రెండేళ్లుగా ప్రజా పాలరెండు సంవత్సరాలుగా రేవంత్ సర్కార్ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తోందని ఎంపీ పేర్కొన్నారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదల అభ్యున్నతిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నూతన రేషన్ కార్డులు జారీ చేస్తూ పేదలకు భరోసా ఇస్తోందన్నారు.సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్ అంశంసింగరేణి రిటైర్డ్ కార్మికులకు రూ.10 వేల పెన్షన్ ఇవ్వాలని పార్లమెంట్‌లో ప్రస్తావించానని, త్వరలోనే మరోసారి ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్తానని వంశీ కృష్ణ తెలిపారు. సింగరేణిలో మారుపేర్ల సమస్యపై కూడా చర్చించామని, కార్మికుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు.ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసిన బీజేపీఉపాధి హామీ పథకాన్ని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఎంపీ ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం పేదల కోసం కాకుండా అదానీ, అంబానీల కోసమే పని చేస్తోందని మండిపడ్డారు. నిరుపేదలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.పెద్దపల్లి అభివృద్ధికి రూ.4,500 కోట్ల నిధులుకేంద్ర ప్రభుత్వం నుంచి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి రూ.4,500 కోట్ల నిధులు తీసుకువచ్చామని ఎంపీ వెల్లడించారు. రోడ్లు, రైల్వే లైన్లు, ఓవర్ బ్రిడ్జీల నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించామని తెలిపారుసెమీకండక్టర్ పరిశ్రమను ఏపీకి తరలింపురాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రావాల్సిన సెమీకండక్టర్ పరిశ్రమను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిందని విమర్శించారు. ఇది తెలంగాణకు జరిగిన అన్యాయమని అన్నారు. ఎన్‌టీపీసీ, ఎరువుల సమస్యలపై చర్చఎన్‌టీపీసీలో 2400 మెగావాట్ల పవర్ ప్రాజెక్టు పనుల పురోగతిపై ఎన్‌టీపీసీ అధికారులతో మాట్లాడినట్లు చెప్పారు. విదేశాల నుంచి యూరియా రాకపోవడం, రామగుండం ఎరువుల కర్మాగారంలో పూర్తి స్థాయిలో ఉత్పత్తి జరగకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్రానికి రావాల్సిన యూరియాను అందించాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. విమానాశ్రయం, లెదర్ పార్క్‌కు ప్రయత్నాలు పెద్దపల్లి జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు కోసం కేంద్ర మంత్రిని కలిసినట్లు ఎంపీ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి సర్వే కోసం రూ.50 లక్షల రుసుము చెల్లించి అధికారులతో సర్వే చేయించామని వెల్లడించారు. అలాగే లెదర్ పార్క్ ఏర్పాటు కోసం కూడా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని చెప్పారు.మహాత్మాగాంధీ పేరు తొలగించే కుమహాత్మాగాంధీ పేరు తొలగించే కుట్రను కేంద్ర ప్రభుత్వం చేస్తోందని వంశీ కృష్ణ ఆరోపించారు. గాంధీజీ ఆశయాలకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## జిల్లాలో తొలిరోజు టెట్ పరీక్షలు ప్రశాంతం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, జనవరి 4 ప్రభాతవార్త:**

జిల్లాలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్) మొదటి రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పూర్తిగా ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ కీలక పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు. జిల్లాలో టెట్ పరీక్షల నిర్వహణ కోసం మొత్తం రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో రెండు సెషన్లకు కలిపి 200 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, మొదటి సెషన్‌కు 44 మంది, రెండవ సెషన్‌కు 38 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు.అలాగే అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో రెండు సెషన్లకు కలిపి 200 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, మొదటి సెషన్‌కు 60 మంది, రెండవ సెషన్‌కు 74 మంది అభ్యర్థులు పరీక్షలు రాశారని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ విధంగా మొదటి రోజు టెట్ పరీక్షలకు జిల్లాలో మొత్తం 400 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, అందులో 216 మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షలకు హాజరై, 184 మంది అభ్యర్థులు గైహాజరు అయినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు తెలిపారు.

అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 163 బి.ఎన్.ఎస్.ఎస్ సెక్షన్ అమలు చేస్తూ ప్రశాంత వాతావరణాన్ని కల్పించినట్లు ఆయన తెలిపారు. టెట్ పరీక్షల నిర్వహణలో పాల్గొన్న విద్యాశాఖ అధికారులు, కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, పర్యవేక్షకులు, సిబ్బంది, పోలీసు శాఖ అధికారుల సమన్వయంతో పరీక్షలు సజావుగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మిగిలిన పరీక్షలు కూడా ఇదే విధంగా ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.

## సమన్వయంతో పని చేస్తే అద్భుత ఫలితాలు

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్**

**కొత్తగూడెం, జనవరి 4 ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తే జిల్లాలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు అని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. టీఎన్జీవో, టీజీవో, ట్రస్మా ఆధ్వర్యంలో పాల్వంచలోని ఓ గార్డెన్ లో ఆదివారం నిర్వహించిన ఖీప్రగతి టుగెదర్ఖీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా పంచాయతీరాజ్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లాలో ఇప్పటివరకు సాధించిన ప్రగతికి సంబంధించిన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. జిల్లా అభివృద్ధికి కావలసిన వనరులు పుష్కలంగా ఉన్నాయని.. వాటిని ఉపయోగించుకోవడంలో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మునగ, అజోల్ల, సమీకృత వ్యవసాయం, కొర్రమీను, కంజు పిట్టల పెంపకం, బయోచార్, ఇటుకల తయారీ వంటి వాటిల్లో మెరుగైన ఫలితాలు సాధించామని అన్నారు. వీటిపై మరింత దృష్టి సారిస్తే జిల్లా రైతాంగం ఆర్థికంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ... గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా వినూత్న కార్యక్రమం చేపట్టామన్నారు. ఇప్పటికే గిరిజన విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించేందుకు కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం విజయవంతంగా కొనసాగిస్తున్నామన్నారు. గిరిజన మ్యూజియాన్ని ఆధునికరించి సందర్శకుల సంఖ్యను పెంచినట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీఓ మధు, జిల్లా పరిషత్ సీఈవో నాగలక్ష్మి వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అమెరికా దాడిని ఖండించాలి

**అమెరికా సైన్యాలు వెనుదిరగాలి**

**గోదావరిఖనిలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నిరసన**

గోదావరిఖని, ప్రభాతవార్త:3




వెనిజులా దేశ అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం చేసుకుని, ఆ దేశ అధ్యక్షుడు నికోలాస్ మధురోను, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌ను అక్రమంగా అరెస్టు చేయడానికి ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ గోదావరిఖనిలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్లకార్డులతో అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ కృష్ణ, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్ మాట్లాడుతూ.. ఐక్యరాజ్యసమితి నియమాలను, అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘిస్తూ అమెరికా వెనిజులాపై దాడులకు పాల్పడుతోందని ఆరోపించారు. వెనిజులా దేశంలోని చమురు సంపదలను కొల్లగొట్టాలనే దురుద్దేశంతో తప్పుడు ఆరోపణలు మోపి, ఆ దేశ ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. వెనిజులా సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసే చర్యలను వెంటనే నిలిపివేయాలని, ఆ దేశ అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం మానుకోవాలని డిమాండ్ చేశారు. ఇది వెనిజులా ప్రజల ప్రజాస్వామిక హక్కులపై దాడిగా వారు అభివర్ణించారు. ప్రపంచ దేశాల ప్రజలు అమెరికా యుద్ధోన్మాద చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బి అశోక్, చిలుక శంకర్, ఈదునూరి రామకృష్ణ, ఐ రాజేశం, జీ మల్లేశం, ఎం కొమరయ్య, ఐఎఫ్టీయూ నాయకులు పి మొండయ్య, ఎన్ రాజేందర్, గుండు రాజయ్య, ఎస్ ప్రసాద్, కే ఎల్లయ్య, కే ధర్మేందర్, ఏ చంద్రయ్య, గడ్డి రాజు, అజయ్, కాంపెల్లి మల్లేశం, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ప్రభుత్వ విప్

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి పేరున రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్, మార్కెట్ కమిటీ పాలకవర్గం, నాయకులతో కలిసి ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండినారాయణ, వార్డు సభ్యులతో పాటు నాయకులు ఎర్రం గంగ నర్సయ్య, గడ్డం శ్రీనివాస్, పిడుగు లచ్చిరెడ్డి, అభిలాష్, యాదయ్య, కొమురె శంకర్,మహిపాల్, నరేంధర్,రవి, లింగం, శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి 4 లక్షల ఎల్ ఓసి

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన చెరుకు వంశీ (18) అనే యువకుడు గత కొంతకాలంగా మూత్ర పిండాల వ్యాధితో బాధ పడుతున్నాడు. రెండు కిడ్నీలు పూర్తిగా పని చేయక పోవడం వల్ల కిడ్నీ మార్పిడి చేయాల్సిన అవసరం ఉంది. తన తల్లి కిడ్నీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న ఆపరేషన్ కు డబ్బులు ఇబ్బందిగా ఉండడంతో ప్రభుత్వ సహాయం కోసం స్థానిక కాంగ్రెస్ నాయకులను కలిశారు. స్థానిక నాయకులు చొరవ చూపి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను సంప్రదించారు. మంత్రి సహకారంతో బాధిత కుటుంబానికి వైద్య చికిత్స కోసం 4లక్షల రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేయించి మంజూరు పత్రాన్ని ఆదివారం రోజున అందజేశారు. నాలుగు లక్షల ఎల్ఓసి అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ చెరుకు రాజు వారి కుటుంబ సభ్యులు మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిటమల్ల రవీందర్ తో పాటు బుర్ర శ్రీనివాస్, పోతర్ల శివాంజనేయులు, సిరవేణి సంపత్, గుజ్జుల రాజు, పెనుకుల సంపత్,బెజ్జంకి జాక్స్, కక్కెర్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ మల్లికార్జున దేవాలయం నిర్మాణానికి రూ. 20 వేలు విరాళం

**-మధుసూదన్ రావు (ఎన్ ఆర్ఐ) కీ ఘనంగా సన్మానం**

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని రంగపేట గ్రామంలోని శ్రీ మల్లికార్జున దేవాలయ నిర్మాణం కోసం వెల్ది గ్రామానికి చెందిన కోరు కంటి హరిత మధుసూదన్ రావు (ఎన్ఆర్ఐ ) దంపతులు రూ. 20.116/ రూపాయలను విరాళంగా యాదవ సంఘ కమిటీ సభ్యులకు ఆదివారం అందజేశారు. రంగ పేట గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం నూతన నిర్మాణం కోసం వెల్ది గ్రామానికి చెందిన కోరు కంటి హరిత మధుసూదన్ రావు ఎన్ఆర్ఐ విరాళంగా రూ. 20116/ అందజేసిన దంపతులకు యాదవ సంఘం అధ్యక్షుడు రాపల్లి రాకేష్, గ్రామ సీనియర్ నాయకులు గోపు సత్యనారాయణరెడ్డి, రామిడి శంకర్ రెడ్డి గ్రామస్తుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కోరు కంటి మధుసూదన్ రావు సేవలకు యాదవ కమిటీ సభ్యులు , గ్రామస్తులు ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్ది గ్రామానికి చెందిన కోరు కంటి మధుసూదన్ రావు కుటుంబ సభ్యులకు శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు. కోరు కంటి మధుసూదన్ రావు తన స్వగ్రామమైన వెల్ది గ్రామంతోపాటు రంగపేట గ్రామంలోని దేవాలయ అభివృద్ధిలో భాగస్వాములు కావడం గొప్ప విషయం అన్నారు. రంగ పేట గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ నిర్మాణం కోసం దాతలు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా విరాళం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు లాగల సమ్మయ్య, గుడాల మహేందర్, నాగుల కొమురయ్య, అనిరెడ్డి సమ్మిరెడ్డి, యాదవ సంఘం కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హామీ నెరవేరుస్తున్న గునుకులపల్లి సర్పంచ్

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలం గునుకులపల్లి గ్రామ నూతన సర్పంచ్ గునుకుల మధుసూదన్ రెడ్డి తాను సర్పంచ్ ఎన్నికలలో భాగంగా ఇచ్చిన గ్రామ అభివృద్ధికి సంబంధించిన హామీలను ఒక్కొక్కటిగా తీరుస్తున్నారు. ఇందులో భాగంగా కోతుల బెడదతో ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజల కష్టాలను తీరుస్తున్నారు. కోతులను పట్టే మంథనీ ప్రాంత వాళ్లను గ్రామంలోకి తీసుకువచ్చి కోతులను పట్టేస్తున్నారు. అదేవిధంగా గ్రామంలో గతంలో ఏర్పాటు అయిన సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ను కూడా పునరుద్ధరించారు. గ్రామంలో అలుముకున్న చీకటిని తొలగించారు. గ్రామాభివృద్ధి కోసం నిరంతరం శ్రమించి 24 గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉంటానని సర్పంచ్ తెలుపుతున్నారు.

## నేరాలు-దారుణాలు

# వ్యవసాయ మోటార్ల కాపర్ వైర్ దొంగతనం

గంగాధర,ప్రభాత వార్త :



మండలంలోని కోట్ల నరసింహులపల్లి గ్రామ శివారులో ఎస్సారెస్పీ కాకతీయ కాలువలో రైతులు తమ పొలాలకు సాగునీరు కొరకు కాల్వలో అమర్చిన వ్యవసాయ మోటార్ల యొక్క కాపర్ వైర్ ను గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రోజున రాత్రి సమయంలో దొంగలించినట్లు సమాచారం మేరకు గంగాధర ఎస్సై వంశీకృష్ణ సంఘటన స్థలాన్ని పరిశీలించగా 12 మంది రైతులకు సంబంధించిన 12 వ్యవసాయం మోటార్ల యొక్క కాపర్ వైర్లు గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు తెలిసింది దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై బి వంశీకృష్ణ తెలిపారు

# కువైట్లో కనగర్తివాసి మృతి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:




మండలం కనగర్తి గ్రామానికి చెందిన మారుపాక నర్సయ్య (55) అనే వలసజీవి కువైట్లో గుండెపోటుతో మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన మారుపాక నర్సయ్య గత 15 సంవత్సరాలుగా ఉపాధినిమిత్తం కువైట్ వెళుతున్నాడు. కొంతకాలంగా కరీంనగర్ శివారులోని చింతకుంటలో ఉంటున్నాడు. గత ఏడాది క్రితం ఇంటికి వచ్చిన నర్సయ్య మళ్లీ వెళ్లి ఇండియాకు వచ్చి పర్మినెంట్ గా ఇంటివద్దనేఉండేందుకు సిద్ధమై మరికొద్ది రోజుల్లో ఇంటికి వచ్చే ప్రయత్నాలు చేస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నంగదిలోనే గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబసభ్యులకు సమాచారం అందింది. నర్సయ్యకుభార్య పద్మ, కూతురు భవానీ, కుమారుడు దత్తు ఉన్నారు.

# బాదిత కుటుంబానికి అండగా ఉంటా

**తండ్రి, కొడుకు మరణించడం బాధాకరం**

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ వంశీకృష్ణ**

రామగిరి, ప్రభాతవార్త:



తండ్రి, కొడుకు ఒకేరోజు మరణించడం బాధాకరమని,ఆ కుటుంబానికి అండగా ఉంటా అని ఎంపీ గడ్డం వంశి కృష్ణ అన్నారు. ఆదివారం రామగిరి మండలం నాగ పల్లి గ్రామంలో ఇటీవల ఒకేరోజు తండ్రి కొడుకులు మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని హాయ్ అన్న పరామర్శించారు. ఎరుకల రాజేశం (60) ఎరుకల శ్రీకాంత్ (30) అనే తండ్రి కొడుకులు అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని కలిసి మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి, బాధితులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

అదేవిధంగా ప్రభుత్వ పరంగా బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

**పాస్‌పోర్ట్ పోయినది..**

జగిత్యాల జిల్లా, జగిత్యాల మండలం, హనుమాన్ వాడకు చెందిన సుద్దాల కార్తిక్, తండ్రి: గంగాధర్ అను నేనుహనుమాన్ వాడ ఇంటి నుండి కొత్తబస్టాండు వైపుగా బైక్‌పై వెళ్తుండగా నా బ్యాగు నుండి ఒరిజినల్ పాస్ పోర్ట్ నెంబర్ S738 6295 గలది పోయినది. ఎవరికైన దొరికినచో సెల్ 9966815801కు సంప్రదించగలరు.

## పద్మశాలీలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి



మల్యాల/ ప్రభాతవా

దేశంలో ప్రత్యేకమైన, గొప్ప వృత్తి నైపుణ్యాన్ని కలిగిన ఘనత కేవలం పద్మశాలీలకే దక్కుతుందని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజేంగి నందయ్య, జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు, ఆదివారం మల్యాల మండల కేంద్రంలో జరిగిన మండల పద్మశాలీల ఆత్మీయ సమావేశంలో నూతనంగా ఎన్నికైన పద్మశాలి సర్పంచ్ లను, వార్డు మెంబర్లను సన్మానించారు, అనంతరం సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. పద్మశాలీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఇందుకోసం ఐకమత్యంతో మెదిలి తమ గౌరవాన్ని, ప్రతిష్ఠతను పెంచుకోవాలని సూచించారు. చట్ట సభలకు ప్రాతినిథ్యం వహించినప్పుడు మాత్రమే పద్మశాలీలు అభివృద్ధి సాధించుకోగలుగు తామన్నారు. పార్టీలకతీతంగా చట్టసభలకు పద్మశాలీ బిడ్డలను పంపించుకోవాల్సిన అవశ్యకత మన బాధ్యత అన్నారు,కార్యక్రమంలో మల్యాల సర్పంచ్ బొట్ల జయ ప్రసాద్, రాష్ట్ర పద్మశాలి నాయకులు బోగ వెంకటేశ్వర్లు, మల్యాల మండల అధ్యక్షుడు ముల్క మల్లయ్య, పద్మశాలి సేవా సంఘాల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, పాల్గొన్నారు.

## సింగపూర్ లో తెలంగాణ వాసుల ఆత్మీయ సమ్మేళనం

### అపురూప కలయిక తో ఆనందోత్సవాలు



మల్యాల , ప్రభాతవా

ఉపాధి కోసం తెలంగాణ నుండి సింగపూర్ దేశానికి వెళ్లి 20 ఏళ్లు గడిచిన సందర్భంలో ఆదివారం ఎన్ఆర్ఐలు ఒకే వేదికపై కలుసుకొని ఆనందోత్స వాలు జరుపుకున్నారు, ఈ సందర్భంగా భూక్య రాజేందర్, బైరి రవి, పెద్ది శేఖర్ ఈ కార్యక్రమానికి ఆర్గనైజర్లుగా నిర్వహించి, తెలంగాణ కు చెందిన సుమారు 120 మంది ఒకే వేదిక వద్ద కలుసుకుని 20 ఏళ్ల ముగింపు సందర్భంగా కేకు కత్తిరించి ఆత్మీయ సమ్మేళనాన్ని ఆనందోత్స వాలతో ఘనంగా జరుపుకున్నారు, సింగపూర్ లో 20 ఏళ్ల గడిచిన మధుర స్మృతులను ఒకరినొకరు పంచుకుంటూ, ఈ వేడుకల్లో ప్రత్యేకతగా తెలంగాణకు చెందిన ఫోక్ ఆర్టిస్ట్ జోగుల వెంకటేష్ ను ఆహ్వానించి వేడుకల్లో తెలంగాణ పాటలతో అలరించారు, తెలంగాణ సాంప్రదాయ రీతిలో ఆటపాటలతో పలకరించుకుంటూ ఆత్మీయతతో ఉత్స వాలను నిర్వహించుకున్నారు,

## డిసిసిబి చైర్మన్ రవీందర్ ను కలిసిన ఎమ్మెల్యే


జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త



కరీంనగర్ డిసిసిబి చైర్మన్ గా 20 ఏళ్ళ సేవలు అందించిన కొండూరు రవీందర్ నీ వారి నివాసం లో కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్


## మంద కృష్ణ మాదిగను కలిసిన మంత్రి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ని హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి నమంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లు ఉన్నారు

## సుదర్శన యాగ సహిత శ్రీవారి కళ్యాణ మహోత్సవం



కోరుట్ల, ప్రభాతవార్త :

శ్రీ వాసవి కళ్యాణ భవనం జవహార్ రోడ్ కోరుట్ల సంఘం ఆవరణలో అంగరంగ వైభవంగా జగద్గురువులు ఆది శంకరాచార్యులు హంపి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ శ్రీమాన్ శ్రీ శ్రీ తాళ్లపాక స్వామీజీ (హరి నారాయణ చార్యులు) తాళ్లపాక వంశస్తులు కన్యాదాతలుగా నిర్వహించారు. పట్టణ పురోహితులు బ్రహ్మశ్రీ పాలెపు రామకృష్ణ శర్మ వైదిక నిర్వహణలో అంగరంగ వైభవంగా శ్రీ శ్రీనివాసుని కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంకేర్య దాతలు కట్కం, జగదీశ్వర్, గోసికొండ కుమారస్వామి, మంచాల జగన్, రుద్ర సుధాకర్, బండి సురేష్ , సిరిమల్లె రవి ప్రకాష్, భీమనాతి రమేష్ , బెజ్జారపు శ్రీధర్, కర్నాల కిషోర్ , నల్ల రతన్, అల్లే నరేంద్ర , నేమురి విజయ్, కట్కం శివ, భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## సర్పంచ్, వార్డ్ సభ్యులు, నూతన ఉద్యోగం పొందిన వారికి సన్మానం





కోరుట్ల, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర మేదరి సంఘం కోరుట్ల, మెట్పల్లి ఆధ్వర్యంలో జిల్లా మేదరి సంఘం సహకారంతో ఇటీవల గెలుపొందిన సర్పంచ్, వార్డ్ సభ్యులు, నూతన ఉద్యోగం పొందిన మేదరి కుల సభ్యులను కోరుట్లలోని కావేరి గార్డెన్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జొరిగేల శ్రీనివాస్, కోన రాజశేఖర్, ఆలిపిరెడ్డి లచ్చయ్య, నాగరాజు, ఉమా, జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఇందూరి గంగాధర్, రమాకాంత్, కోరుట్ల పట్టణ అధ్యక్షులు చిలివేరి విజయ్, మెలుమూరి మోహన్, మెట్పల్లి అధ్యక్షులు నగూరి రాజేష్, ఊరే నగేష్, కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఎగ్జిబిషన్ - విజ్ఞాన విహార యాత్రలో కేరళ విద్యార్థులు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్లలోని కేరళ హై స్కూల్ విద్యార్థులు యూకేజీ నుండి ఆరవ తరగతి వరకు తమ ఉపాధ్యాయులతో కలిసి కరీంనగర్ మల్టీపర్పస్ పార్క్ లో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ - విజ్ఞాన విహార యాత్ర వెళ్లారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రెసిడెంట్ ఎం.ఏ. బారీ, కరెస్పాండెంట్ ఎం.ఏ. హాది, ప్రిన్సిపల్ మిస్ సెలిన్ బారీ లు విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ పిక్నిక్ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా అడ్వకేట్, సోషల్ వర్కర్ దొంతుల వాణి రవీందర్ హాజరై విద్యార్థులను ఉత్సాహపరచగా, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలను పరిశీలించి ప్రాథమిక శాస్త్ర విజ్ఞానం పొందారన్నారు. ఈ విజ్ఞాన విహార యాత్ర ద్వారా పిల్లలు శాస్త్ర విషయాలను ఆసక్తిగా నేర్చుకోవడంతో పాటు ఎంతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని కిరాణా దుకాణాలు, టిఫిన్ సెంటర్లు, చికెన్ సెంటర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని 5వేల జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించడం జరిగింది. ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చెయ్యని దుకాణ దారులకు ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసి రూ. 4వేల 128 ఫీజు కట్టించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలని, లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలని, వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి,హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్ , అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, జవాన్లు రమేష్, రాజేష్, చంద్రప్రకాష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సౌదీ అరేబియాలో మన్నెగూడెం మాజీ సర్పంచ్ నరేష్ పుట్టినరోజు వేడుకలు



భీమారం, ప్రభాతవార్త :-

భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామ మాజీ సర్పంచ్ తేలు నరేష్ ఉపాధి నిమిత్తం గత కొన్ని సంవత్సరాలుగా సౌదీ అరేబియాలో నివాసం ఉంటున్నారు. విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ స్వగ్రామంపై ఉన్న ప్రేమను, సేవాభావాన్ని ఎప్పటికీ మరవకుండా కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని సౌదీ అరేబియాలో నివసిస్తున్న మన్నెగూడెం గ్రామస్తులు, ఆయన స్నేహితులు వంద మందికి పైగా కలిసి శనివారం రోజు రాత్రి కలిసి కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మోటార్ల కాపర్ వైర్ దొంగతనం

గంగాధర,ప్రభాత వార్త :

మండలంలోని కొట్ల నరసింహులపల్లి గ్రామ శివారులో ఎస్సారెస్పీ కాకతీయ కాలువలో రైతులు తమ పొలాలకు సాగునీరు కొరకు కాల్వలో అమర్చిన వ్యవసాయ మోటార్ల యొక్క కాపర్ వైర్ ను గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రోజున రాత్రి సమయంలో దొంగలించినట్లు సమాచారం మేరకు గంగాధర ఎస్సై వంశీకృష్ణ



సంఘటన స్థలాన్ని పరిశీలించగా 12 మంది రైతులకు సంబంధించిన 12 వ్యవసాయం మోటార్ల యొక్క కాపర్ వైర్లు గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు తెలిసింది దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై బి వంశీకృష్ణ తెలిపారు

# కేంద్ర ప్రభుత్వం కేటాయించే నిధులతో పంచాయతీల అభివృద్ధి

ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

ఎమ్మెల్సీని కలిసిన నూతన సర్పంచ్‌లు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కేటాయించే నిధులతో పంచాయతీల అభివృద్ధి జరుగుతుందని బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య అన్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిజెపి మద్దతుతో గెలుపొందిన పెద్దపల్లికి చెందిన బొంపల్లి గ్రామ సర్పంచ్ దాడి సంతోష్, నిమ్మనపల్లి గ్రామ సర్పంచ్ వెల్పుల రమేష్, బంధంపల్లి మాజీ సర్పంచ్ పురెల్ల రాజేశం, వెంకట్రావుపల్లి వార్డు సభ్యులు బడుగు శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజి బాబు తదితరులు ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మల్క యశస్వీలను హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అమలవుతున్న అనేక సంక్షేమాభివృద్ధి పథకాలతో పాటు గ్రామ పంచాయతీల కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, వీటిలో ముఖ్యమైనవి పీఎం కిసాన్ (రైతులకు ఆర్థిక సాయం), పీఎంఏవై(అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు), గ్రామీణ ఉపాధి హామీ పథకం, మరియు వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్ పథకాలతో పాటు గ్రామీణ ఆస్తి హక్కుల నమోదు,



యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే గ్రామీణ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేసి పంచాయతీలను అభివృద్ధి చేయాలని తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం, పంచాయతీ స్థాయిలో యువత క్రియాశీలక పాత్రపై సుదీర్ఘంగా వారితో చర్చించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని మరింత బలపరుస్తూ ప్రజల కోసం కలిసి పనిచేయాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య సూచించారు. అనంతరం బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మల్క యశస్వీ, సర్పంచ్‌లను, గ్రామ సమస్యలు, యువత ఎదుర్కొనే సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లిలోని గ్రామాల అభివృద్ధికి, యువతకు అన్ని రకాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## ఓసిపి-5లో బాంబు పేలుళ్లపై టీఆర్ఎస్‌డీపి నేతల పరిశీలన

ప్రజల భయాందోళనలపై ఆందోళన

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ-1 ఏరియా పరిధిలోని ఓసిపి-5 ప్రాజెక్టులో జరుగుతున్న బాంబు పేలుళ్ల వల్ల ప్రభావిత ప్రాంతాల ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారని తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ (టీఆర్ఎస్‌డీపీ) రాష్ట్ర నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. పేలుళ్ల దాటికి సమీప గృహ నివాసాల్లో పగుళ్ల ఏర్పడుతూ, ఇండ్లు పడిపోతాయనే ఆందోళన ప్రజల్లో నెలకొందని తెలిపారు. పేలుళ్ల సమయంలో వెలువడుతున్న దుమ్ము, ధూళి కారణంగా చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం స్థానిక ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ లలిత్‌కుమార్‌ను కలిసి బాంబు పేలుళ్లను నియంత్రించాలని వినతిపత్రం అందజేసినట్లు నేతలు తెలిపారు. ఆ వినతి కొనసాగింపుగా శుక్రవారం టీఆర్ఎస్‌డీపీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వాసంపల్లి ఆనంద్‌బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈదునూరి నర్సింగ్, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి తోడేటి స్వరూప తదితర నాయకులు సింగరేణి అధికారుల అనుమతితో ఓసిపి-5 ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అడిషనల్ మేనేజర్ ద్వారా బాంబు బ్లాస్టింగ్ జరుగుతున్న విధానాన్ని స్వయంగా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ప్రభావిత ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పేలుళ్లను నిర్వహించాల్సిందిగా, అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సింగరేణి అధికారులను వారు కోరారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులకు హాని కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తకి గుర్తింపు

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జగిత్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, ప్రత్యేక ఆహ్వానితులు వెంకట స్వామి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూమున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తలే రథ సారథులు అన్నారు 1987 నుండి 2019 మినహా జగిత్యాల మున్సిపల్ పై కాంగ్రెస్ జెండాఎగురవేసినం. కాంగ్రెస్ పార్టీ జగిత్యాల పట్టణంలో ఆధిపత్యం కొనసాగుతోంది..బీ ఆర్ ఎస్ పాలనలో ఐదేళ్ల మున్సిపల్ పాలనలో 16 మంది కమిషనర్లు మార్చిన బీ ఆర్ ఎస్ ఘనత. ఏసీబీ దాడులు, విజిలెన్స్ తనిఖీలుఎనిమిది మంది అధికారులు జైలు పాలయ్యారు. బీ ఆర్ ఎస్ పాలనకు అద్దం పట్టిందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కొత్త మోహన్ బండ శంకర్ గాజుల రాజేందర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ప్రముఖ వైద్యులు

జూలపల్లి,ప్రభాతవార్త:



పెద్దాపూర్ శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖ ఈఎన్టి వైద్యులు రమణ చారి కుటుంబ సమేతంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు చెల్లించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు రమణాచారి మాట్లాడుతూ శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమై విలసిల్లుతున్నాడని అన్నారు. అనంతరం కంకణాల జ్యోతిబసు డాక్టర్ రమణ చారిని ఆలయం అభివృద్ధి కి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని అడుగగా ఆయన వెంటనే స్పందించి తప్పకుండా నేను ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని మాట ఇవ్వడం జరిగింది.

## ఎమ్మెల్యే విజ్జన్నకు కృతజ్ఞతలు తెలిపిన స్వర్ణకార సంఘాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణుల స్వర్ణకారుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, విశ్వబ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో పాటు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ కలిసి వినతిపత్రం అందచేశారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వబ్రాహ్మణులు వృత్తి సంబంధిత సమస్యలు, ఆర్థిక ఇబ్బందులతో ఎదుర్కొంటున్న సమయంలో, వారి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యేలు ముందుకు రావడం అభినందనీయమని స్వర్ణకార సంఘాల నాయకులు తెలిపారు. గతంలో స్వర్ణకారుల సమస్యలపై రాజకీయ నాయకులు పెద్దగా చొరవ చూపని పరిస్థితుల్లో, పెద్దపల్లి ఎమ్మెల్యే ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రంగు శ్రీనివాస్, శ్రీరామోజు రాజు, భాస్కరాచారి, వెంకట నరసయ్యా, వెంకటేశ్వర్లు, జగన్ వివిధ మండలాల స్వర్ణకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శివంగలపల్లెలో చిరుత సంచారం

ప్రభాతవార్త కొనరావుపేట

కొనరావుపేట మండలం శివంగలపల్లి గ్రామ శివారులో చిరుత సంచారం గొర్రెల మందపై దాడి చేసి గొర్రెలను వెతికెళ్లగా గొర్ల కాపరి బొద్దు శంకర్ అరవడంతో చిరుత గొర్రెను తిని అక్కడే వదిలిపెట్టి వెళ్ళింది వెంటనే గ్రామాల్లోకి వచ్చి చిరుత సంచరిస్తుందని తెలపడంతో అందరూ చాకచక్యంగా పంట పొలాల నుంచి గ్రామంలోకి వచ్చారు గ్రామ రైతులు పంట పొలాల వద్దకు వెళ్లాలంటే భయాందోళన గురవుతున్నారు అటవీ అధికారులు చిరుతను పట్టుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న పెద్దినేని దంపతులు

బయ్యారం,జనవరి4,ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక సహిత మల్లి ఖార్జున స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వ హించారు. గ్రామంలో 19 మంది స్వాములు మాలలు ధరించి 40 రోజులు భక్తితో పూజలు నిర్వహించి ఆదివారం ఇరుముడి మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దినేని వెంకటేశ్వరావు, బేబీ దంపతులు హాజరై స్వాములకు పూలమాలలు వేసి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో కనకయ్య, వార్డు సభ్యులు సరోజిన, సరిత, స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడు సొసైటి కేంద్రంలో రైతుల నమోదుపై అవగాహన

బయ్యారం,జనవరి4,ప్రభాతవార్త:

బయ్యారం మండలంలోని గౌరారం గ్రామపంచాయతీ రైతులకు తెలంగాణ రాష్ట్ర రైతుల నమోదు, యూరియా పంపిణీ విధానం, ప్రస్తుతం ఉన్న యూరియా అందుబాటు స్థితిపై అవగాహన కల్పించే కార్యక్రమం పీఏసీఎస్ ఉప్పలపాడు కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల ప్రత్యేక అధికారి ఏ.శ్రీనివాసరావు రైతుల నమోదు ప్రాముఖ్యత, దాని ద్వారా ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలవడం, వ్యవసాయ సేవలు సమర్థవంతంగా అందడం వంటి అంశాలను రైతులకు వివరించారు. అలాగే యూరియా పంపిణీ విధానం, సిఫారసు చేసిన మోతాదుల ప్రకారం యూరియా వినియోగంపై మండల వ్యవసాయ అధికారి కే.రాజు రైతులకు అవగాహన కల్పించారు. జిల్లాలో యూరియా సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అవసరానికి అనుగుణంగా సకాలంలో సరఫరా చేయబడుతుందని రైతులకు భరోసా ఇచ్చారు.

### భాధిత కుటుంబానికి పరామర్శ

బయ్యారం,జనవరి4,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలోని దోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామంలో కంపసాటి సోమమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించగా ఆదివారం వారి కుటుంబాన్ని హైదరాబాద్ శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్, బయ్యారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్‌రెడ్డి, ఇతర మిత్ర బృందం పరామర్శించి మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతురాలి కుమారులు మల్లికార్జున్, మధుసూదన్‌యాదవ్ లకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన అథ్లెటిక్స్ కోచ్ శ్రీనివాస్, మహేష్‌రెడ్డి, మల్లిఖార్జున్, లింగయ్య, రామారావు, వీరాంజనేయులు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేల స్మారక పోటీలు ప్రారంభం

ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు
కొమిరెడ్డి కరంచంద్.



**మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యేల స్మారక పోటీలను ఆదివారం ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ మెట్పల్లి పట్టణంలోని అంబేద్కర్ మినీ స్టేడియంలో జిల్లా అథ్లెటిక్స్ సబ్ జూనియర్ ఛాంపియన్షిప్ పోటీలను స్వర్గీయ మాజీ శాసనసభ్యులు స్మారక కార్థం కొమిరెడ్డి రాములు, జ్యోతక్క స్మారక కార్థం నిర్వహించిన పోటీలను ముఖ్య అతిథిగా పాల్గొన్న సుప్రీంకోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరమ్ చంద్,విజయ్ ఆజాద్ లు ఈ పోటీలను ఆదివారం ప్రారంభించినారు. అనంతరం,ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, చిన్నతనం నుండి చిన్నారులకు, సెల్ ఫోన్ ఇవ్వడంతో, అలవాటు పడుతున్నారని దీనివలన విద్యార్థులు, మానసిక పరిపక్వత బావో ద్వేగా స్థిరత్వం పై క్రీడల వల్లే సాధ్యం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి అన్నారు.జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థినీ విద్యార్థులు చదువులో మానసిక ఒత్తిడి సమస్యను జయించాలంటే అది కేవలం క్రీడలతోటే సాధ్యం అవుతుందని యువతి యువకులు నిరంతరం క్రీడలపై దృష్టి సారించాలని క్రీడల వలన స్నేహభావం ఏర్పడుతుందని గెలుపు ఓటములతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తల్లిదండ్రులు తమ పిల్లల్ని పోటీ వాతావరణం లో పరీక్షల్లో మార్కులని ప్రతిభకు కొలమానంగా భావించడం తమ పిల్లల్ని ఇతరులతో పోల్చుకోవడం వలన పలు కారణాలతో విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారని దీంతో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని చిన్న చిన్న సమస్యలకు ఎదురుకోలేకపోతున్నారని ఇప్పటికైనా తల్లిదండ్రులు చదువుతోపాటు ఆటలపై ఆసక్తి పెంపొందించాలని కోరారు. ఆదివారం జరిగిన మెట్పల్లి మినీ స్టేడియం లో ప్రారంభమైన పోటీలు 8/10/12/14/20 బాలబాలికలు యువతీ యువకులకు 60, మీటర్ల పరుగు పందెం 100, 200, 400, 600 మీటర్ల పరుగు పందెం మరియు లాంగ్ జంప్, షాట్ పుట్,ఈ పోటీలో గెలుపొందిన క్రీడాకారులను ఈనెల 18వ,తేదిన అదిలాబాద్ లో 11వ తెలంగాణ సబ్ జూనియర్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని ఈ పోటీల్లో 646 మంది క్రీడాకారులు పాల్గొన్నారు గెలుపొందిన క్రీడాకారులకు ప్రశంస పత్రములు, బంగారు, వెండి, కాంస్య, మెరిట్ సర్టిఫికెట్స్ పార్టిసిపేషన సర్టిఫికెట్స్, అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్రీడా ఉపాధ్యాయులు సంఘం ఉపాధ్యక్షులు, ఎర్దపురం అంజయ్య, గజల్లి రాందాస్, కాంగ్రెస్ నాయకులు అల్లూరి మహేందర్ రెడ్డి, ఎండి రైసొద్దీన్,సర్పంచ్ వెల్లుల్ల గూడూరు తిరుపతి, బెజ్జారపు శ్రీనివాస్,కార్తీక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో సత్తా చాటిన మెట్‌పల్లి విద్యార్థులు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



రాష్ట్రస్థాయి కరాటే పోటీలు కరీంనగర్ లో ఆదివారం జరుగగా.. మెట్‌పల్లి కి చెందిన 9 మంది విద్యార్థులు సత్తా చాటినట్లు జిల్లా చీఫ్ కరాటే మాస్టర్ పశునూరి అవినాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ కరాటే పోటీలలో జగిత్యాల జిల్లా పరిధిలోని మెట్పల్లి కి చెందిన 9 మంది కరాటే విద్యార్థులు పాల్గొనగా, అండర్10 కటాస్,స్పారింగ్ విభాగంలో విశ్వశ్రీ, అక్షర,శ్రీ రాజ్ లు ద్వితీయ స్థానం సాధించగా, అండర్ 12లో ఆరాధ్య, హరి చరిత్, ప్రథమ స్థానం సాధించగా,అండర్ 14లో శివ చరణ్, శ్రీవల్లి, శోభన్ లు ప్రథమ స్థానం సారించారని తెలిపారు. రాష్ట్రస్థాయి ఛాంపియన్స్ కరాటే పోటీలలో వివిధ జిల్లాల నుండి నుంచి 800 మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నారని కరాటే మాస్టర్ అవినాష్ తెలిపారు.గెలుపొందిన విద్యార్థులకు ఛాంపియన్షిప్ ట్రోఫీలు,సర్టిఫికెట్లను టోర్నమెంట్ నిర్వాహకులు అందజేశారు.ఈకార్యక్రమంలో జగిత్యాల జిల్లా చీఫ్ ఇన్స్ట్రక్టర్ మాస్టర్ పసునూరి అవినాష్,కరాటే విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.ఛాంపియన్స్ షిప్ ట్రోపీలో గెలుపొందిన విద్యార్థులను గ్రామస్తులు అభినందించారు.

## ఆర్టీసీ బస్సు, కారు ఢీకొని పలువురికి గాయాలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి వద్ద బస్సును తవేరా వాహనం ఢీకొట్టిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం తెల్లవారుజామున మెట్పల్లి నుంచి హైదరాబాద్ కు వెళ్తున్న టీఎస్ 16 యుసి 3599 నెంబర్ గల బస్సు మేడిపల్లి గ్రామంలోని భాస్కర హాస్పిటల్ వద్ద ఎపి 09 బిఆర్ 4203 అను తవేరా వాహనం ఎదురుగా వచ్చి ఢీకొనడంతో పలువురికి గాయాలు అయ్యాయి. తవేరా వాహనాన్ని నడుపుతున్న ఠాగూర్ రాజేందర్ సింగ్ వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ రాంగ్ రూట్ లో ఆర్టీసీబస్సుకు ఎదురుగా వచ్చి ఢీకొనగా, తవేరా వాహనంలో ప్రయాణిస్తున్న కోరుట్ల పట్టణానికి చెందిన సుంకేం రాజేష్ తో పాటుగా పలువురికి గాయాలు అయ్యాయి. గాయపడ్డ వారిని మెట్ పల్లి తోపాటు కరీంనగర్, నిజామాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నట్టుగా సమాచారం, ఆర్టీసీ బస్ డ్రైవర్ కత్తి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనీల్ యాదవ్ తెలిపారు.

## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటూ,వైద్య సేవలు అందించడానికి హెల్త్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం అన్నారు. పట్టణంలోని 21, 22 వార్డులలో హెల్త్ కార్డులను లబ్ధిదారులకు ఆదివారం కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా జెట్టి లింగం మాట్లాడుతూ..పేదలకు ఆసుపత్రిలలో చికిత్స నిమిత్తం సిఎం సహాయ నిధి అందించడం జరుగుతుందని,పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో మెట్‌పల్లి పట్టణ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, పుల్లూరి వెంకటేష్,నాయకులు ఎండి జావిద్, నాగరాజు, నరసింహా చారి,కొనేరు హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆలిండియా జనరల్ కౌన్సిల్ మెంబర్ గా రాగుల రమేష్.

చిట్యాల, జనవరి 4 ప్రభాతవార్త :



సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ సిఐటియు జాతీయ జనరల్ కౌన్సిల్ మెంబర్ గా సిఐటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో ఐదు రోజులపాటు జాతీయ మహాసభలు జరిగాయి. చివరి రోజు రాబోవు మూడు సంవత్సరాల కాలానికి జాతీయ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి రాగుల రమేష్ జనరల్ కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికయ్యారు. జాతీయస్థాయి కౌన్సిల్ మెంబర్ గా ఎన్నిక కావడానికి సహకరించిన వామపక్షాల నాయకులకు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. చిట్యాల మండల కేంద్రానికి చెందిన రాగుల రమేష్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ సిఐటియు ఆల్ ఇండియా జనరల్ కౌన్సిల్ మెంబర్ గా ఎన్నిక కావడం తన బాధ్యతను పెంచాయన్నారు. రాబోవు కాలంలో ఉద్యోగుల, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీలమైన పోరాటాలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రధానంగా గత 12 సంవత్సరాల కాలంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మండిపడ్డారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి యాజమాన్యాలకు అనుకూలంగా ,నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీల కోసం ఉన్నటువంటి జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి, జి...రాంజీ స్కీమును తీసుకువచ్చిందని ధ్వజమెత్తారు. దీని ద్వారా గ్రామీణ వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి విధానాలపై ఐక్య పోరాటాలను నిర్వహిస్తామని పునరుద్ఘాటించారు. నూతనంగా తీసుకువచ్చిన విత్తనా సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని ,2025 విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలను 26,000గా నిర్ణయించి అమలు చేయాలని,ప్రభుత్వం రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, ఇందు కోసం ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు.

## వాహనదారులు జాగ్రత్త..

**మొగుళ్లపల్లి, జనవరి4, ప్రభాత వార్త:** మండల వాహనదారులకు, నడక మార్గమున వెళ్ళే ప్రయాణీ కులకు రోడ్డు మార్గ మున వెళ్ళే సమయములో దట్టమైన పొగ మంచు కారణంగా ప్రమా దాలు జరిగే అవకాశాలు ఉన్నందున,మొగుళ్ళ పల్లి ఎస్సై బి అశోక్ గారి సూచనలు జారిచేశారు. ముఖ్యంగా దట్టమైన పొగ మంచు మధ్య సురక్షి తంగా డ్రైవ్ చేయడానికి, ఈ క్రింది నియ మాలను పాటించాలి. ఇతర వాహనాల నుండి దూరం వహించడం, విండ్ షీల్డ్స్ పొగ మంచును తొలగించడానికి వెచ్చని ఏ/సి ని ఉపయోగించడం , పొగ మంచులో రోడ్డుపై మీ వాహనాన్ని పార్క్ చేయవద్దు. హెడ్లైట్లను తక్కువ బీమ్ పై ఉంచడం,వంటి సూచనలు పాటించడం వలన ప్రమాదాలు తగ్గించవచ్చు అని తెలిపారు. సాధ్యమైనంత వరకు ప్రయాణానికి దూరంగ ఉండటం మంచిది సూచనలు జారిచేశారు.

## హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనా ట్రైబల్ విద్యార్థులు..

అభినందించిన ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి

**కాటారం, జనవరి 4, ప్రభాతవార్త**

హ్యాండ్ బాల్ అకాడమీ క్రీడాకారుడు ఈ నెల 25నుండి 27వరకు మహబూబ్ నగర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి యు/14 ఇయర్స్ హ్యాండ్ బాల్ చాంపియన్ షిప్ లో వరంగల్ జట్టు తరుపున కాటారం గురుకులం క్రీడాకారుడు పి. రమేష్ అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి వరంగల్ జిల్లా గోల్డ్ మెడల్ సాధించి అందులో జాతీయ స్థాయికి ఈ నెల 5 నుండి 10వరకు రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ జిల్లాలో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. వీరి ఎంపిక పట్ల జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్ జీఎఫ్ ఐ కార్యదర్శి జైపాల్, పేట సంఘం ప్రెసిడెంట్ శిరంగి రమేష్ తెలిపారు. వీరి ఎంపిక పట్ల కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి, వైస్ ప్రిన్సిపాల్ ఎం.వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ బలరాం, పీడీ కుడిమేత మహేందర్, పిఈటీ మంతెన శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేష్, ఉపాధ్యాయులు హర్షం వక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## 30 వ వార్డులో జెండా ఆవిష్కరణ

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

:సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 30 వార్డులో కర్నే హరీష ,రేవంత్ ఆధ్వర్యంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ భారతీయ జనతా పార్టీ జెండా ఆదివారం ఆవిష్కరించారు . ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ పై భారతీయ జనతా పార్టీ జెండా ఎగిరేల పనిచేయాలన్నారు. భారతీయ జనతా పార్టీ పేదల సంక్షేమం ఎన్నో పథకాలను అమలు చేసిందని అన్నారు. ప్రతి వార్డు అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. 30 వార్డులను ప్రజలందరూ కర్నే హరీష ప్రజలందరూ దీవించాలనీ కోరారు.కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా చేయడంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రాం ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షురాలు బర్కం లక్ష్మీ ృ, నవీన్ యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్,



కొండ నరేష్, ఉపాధ్యక్షులు సూరం వినయ్, మోర శ్రీహరి, నరసయ్య, అధికార ప్రతినిధులు చొప్పదండి శ్రీనివాస్, మోర రవి, దూరం సురేష్, దేవరాజు, సీనియర్ నాయకులు నాగుల శ్రీనివాస్, సదానందం, ప్రతాప్, భాస్కర్, వద్నాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థి

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**



.వరంగల్ లో జరిగిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ లో తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన బర్ల సాయి ప్రభంజన్ అనే విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించాడు.సాయి ప్రభంజన్ జిల్లెల్ల క్రాసింగ్ లోని విజ్ఞాన్ విద్యనీకేతన్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు.ఈ సందర్భంగా కరాటే పోటీల్లో సత్తా చాటిన సాయి ప్రభంజన్ ను కోచ్ బాలరాజు,ఉపాధ్యాయులు,గ్రామస్తులు అభినందించారు..

## నిరుపేద కుటుంబానికి సర్పంచ్ బియ్యం వితరణ

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**



తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన గుజ్జుల బాలమల్లు గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబాన్ని సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు పూర్మాని రాజశేఖర్ రెడ్డి పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆపద సమయంలో కుటుంబానికి అండగా నిలిచి మనోధైర్యాన్ని నింపిన సర్పంచ్ శేఖర్ రెడ్డికి కుటుంబ సభ్యులు,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు మోతే మహేష్ యాదవ్,సజ్జన ప్రశాంత్,పసుపుల ప్రవీణ్,గోడిసేలా నవీన్,బిఆర్ఎస్ నాయకులు సత్తు రామ్ రెడ్డి,కర్నే బాలయ్య,గుడిసెల బాబు,గోడిసెల రాజు తదితరులు పాల్గొన్నారు..

## నూతన సర్పంచ్ కు సన్మానం.

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**



.తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామానికి చెందిన ఆదర్శ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సిలివేరి లావణ్య చిరంజీవి,ఉప సర్పంచ్ బాలయ య్య,వార్డు మెంబర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సంద ర్భంగా ఘనంగా సత్కరించిన ఆదర్శ పద్మశాలి సంఘ సభ్యులకు సర్పంచ్ సిలివేరి లావణ్య చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిలివెరి లావణ్య చిరంజీవి, ఉప సర్పంచ్ బాలయ్య,వార్డు సభ్యులు,ఆదర్శ పద్మశాలి సంఘం సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ,సర్పంచ్ సాగర్ లు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,సర్పంచ్ గాధగోనీ సాగర్ గౌడ్,ఉప సర్పంచ్ సందీప్,పాలక వర్గ సభ్యులు,గంగపుత్ర సంఘం అధ్యక్షులు శ్రీనివాస్,సంఘ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న భీమన్న ఆలయాల్లో భక్తుల రద్దీ

**– స్వామివారిని దర్శించుకున్న 50వేల మంది భక్తులు**

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర భీమేశ్వర స్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 5గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాలలో పాల్గొన్నారు. 50వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. అమ్మవారికి బోనం సమర్పించుకునేందుకు క్యూలైన్లలో బారులు తీరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## రాజన్న ఆలయ వసతి గృహాల్లో అపచారం

**– మాంసాహారంపై నిషేధం ఉన్న యధేచ్ఛగా కోతలు**

**– ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బిజెపి నాయకులు రామకృష్ణ**

**వేములవాడ, ప్రభాతవార్త:**

తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర బీమేశ్వర స్వామి ఆలయ వసతి గృహాల్లో అపచారం చోటు చేసుకుంది. భీమేశ్వర వసతి గృహాల్లో మాంసాహారం, మద్యంపై నిషేధం ఉన్న మేకలు, గొర్రెలను కోసుకొని యధేచ్ఛగా విందులు చేసుకుంటున్నారు. దీనిపై బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ లడ్డూ కౌంటర్‌ను ఆనుకొని విందులు చేసుకున్న ఆలయ అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు., సామాన్యులు రూమ్‌లో భోజనం వండుకున్న అభ్యంతరం వ్యక్తం చేసే ఆలయ అధికారులు విఐపి గెస్ట్‌హౌస్‌లో మద్యం, మాంసంతో విందులు చేసుకున్న పట్టించుకోవడం లేదనిమండిపడ్డారు. రాజన్న ఆలయంలో పరిపాలన పూర్తిగా అదుపు తప్పిందని తెలిపారు. ఆలయ పరిసరాల్లో మాంసాహారం భుజించరాదని, కోయరాదనే ఆంక్షలు ఉన్న అవి బోర్డు మీద రాతలకే పరిమితం అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో లక్షలాది మంది భక్తులు వస్తున్న ఇప్పటి వరకు ఎలాంటి సదుపాయాలు చేయకుండా మీడియాకు ఏదోచేస్తున్నట్లు సమాచారం అందిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి విషయంలో గొప్పలు చెప్పుకోవడం తప్ప జరిగిందేమీ లేదని పేర్కొన్నారు. మాంసాహార నిషేధం అమలు విషయంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




## గురుకుల విద్యాసంస్థల్లో ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**



: గురుకుల విద్యాసంస్థల్లో ప్రవేశానికి నిర్వహించనున్న పరిక్ష కోసం అర్హులైన విద్యార్థులు నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకులాల్లో 2026 2027 విద్యా సంవత్సరంలో ఐదో తరగతిలో నూతన ప్రవేశానికి అలాగే ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ఉన్న ఖాళీల భర్తీకి ఫిబ్రవరి 22వ తేదీన ప్రవేశ పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నాం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రవేశ పరీక్ష కోసం ఈ నెల 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

## భద్రత వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరన

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



భద్రత వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ ను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా కేంద్రంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనతో వాహనాలను నడపాలని సూచించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలను, సీటు బెల్ట్ ధరించి వాహనాలను నడపాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖ అధికారి లక్ష్మణ్ , పట్టణ సీఐ కృష్ణ, అధికారులు వంశీ, ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్, రవాణా శాఖ మెంబర్ శ్రీనాథ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు

## రవాణా శాఖ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**

రోడ్డు భద్రత వారోత్సవాల భాగంగా జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో జిల్లా అధికారి లక్ష్మణ్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలను ఆదివారం నిర్వహించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భములో ఎల్ వి ప్రసాద్ ఐ ఇనిస్టూట్ సౌజన్యం తో 200 మంది డ్రైవర్లకు కంటి పరీక్షలు,ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని డిటిఓ తెలిపారు . ఈ కార్యక్రమంలో వాహనాల తనిఖీ అధికారి వంశీధర్ సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి రజని, పృథ్వీరాజ్ వర్మ , ఆర్టీవో మెంబెర్ సంగీతం శ్రీనాథ్ పాల్గొన్నారు

## నేషనల్ కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థి.

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.వరంగల్ లో జరిగిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ లో తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన బర్ల సాయి ప్రభంజన్ అనే విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించాడు.సాయి ప్రభంజన్ జిల్లెల్ల క్రాసింగ్ లోని విజ్ఞాన్ విద్యనీకేతన్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు.ఈ సందర్భంగా కరాటే పోటీల్లో సత్తా చాటిన సాయి ప్రభంజన్ ను కోచ్ బాలరాజు,ఉపాధ్యాయులు,గ్రామస్తులు అభినందించారు..

# జనావాసాల మధ్య మృత్యువు నీడ..పట్టించుకోని విద్యుత్ శాఖ..!

◆ప్రమాదకరంగా సింగల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ శిథిలమైన స్తంభం..

◆తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని తుంగూర్ వాసుల డిమాండ్





బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ గ్రామం, కొత్తపేట వాడలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రజల ప్రాణాల మీదకు తెస్తోంది. జనావాసాల మధ్య ఉన్న ఈ సింగల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ అత్యంత ప్రమాదకర స్థితిలో ఉందని, ఏ క్షణాన ఏం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే..కొన్నేళ్ల క్రితం కొత్తపేట వాడలో ఏర్పాటు చేసిన ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను అధికారులు చాలా తక్కువ ఎత్తులో బిగించారు. దీని చుట్టూ ప్రమాదాలు జరగకుండా ఎలాంటి రక్షణ కంచె ఏర్పాటు చేయకపోవడంతో, ఆ దారిలో వెళ్లే చిన్నపిల్లలు, పశువులకు విద్యుత్ ప్రమాదం పొంచి ఉంది. దానికి తోడు అక్కడ ఉన్న విద్యుత్ స్తంభం ( సిమెంట్ పెచ్చులూడిపోయి, పూర్తిగా డ్యామేజ్ అయ్యి ఎప్పుడు కూలుతుందో తెలియని స్థితిలో ఉంది.గతంలోనే ప్రమాదం..ఇదే ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గతంలో విద్యుత్ షాక్ తగిలి ఓ పాడి గేదె మృతి చెందిందని స్థానికులు గుర్తు చేస్తున్నారు. ఈ విషయాన్ని, ప్రస్తుత ప్రమాదకర పరిస్థితిని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, కనీసం రక్షణ కంచె వేయడానికి కూడా ఎవరూ ముందుకు రాలేదని, అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు.ప్రజల డిమాండ్:ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి, మరో ప్రమాదం జరగకముందే చర్యలు చేపట్టాలి. శిథిలమైన స్తంభాన్ని తొలగించి, ట్రాన్స్‌ఫార్మర్‌ను సరైన ఎత్తులో అమర్చాలని, అలాగే చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని తుంగూర్ గ్రామస్థులు స్థానికులు కోరుతున్నారు.

# పద్మశాలిలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

◗జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజేంగి నందయ్య

◗ మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

దేశంలో ప్రత్యేకమైన, గొప్ప వృత్తి నైపుణ్యాన్ని కలిగిన ఘనత కేవలం పద్మశాలీకే ఉందని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజేంగి నందయ్య, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ కొనియాడారు. ఆదివారం జగిత్యాల జిల్లా మాల్యాల మండల కేంద్రంలో ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశంలో నూతనంగా ఎన్నికైన పద్మశాలి సర్పంచ్ లను, వార్డు మెంబర్లను సన్మానించి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పద్మశాలీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరారు.పద్మశాలీలు సంఘటితమై ఐకమత్యంతో మెదిలి తమ గౌరవాన్ని, ప్రతిష్టతను పెంచుకోవాలని సూచించారు. చట్ట సభలకు ప్రాతినిథ్యం వహించినప్పుడు మాత్రమే తమ న్యాయమైన కోర్కెలు సాధించుకోగలుగుతామన్నరు. పార్టీలకతీతంగా చట్టసభలకు పద్మశాలీ బిడ్డలను పంపించుకోవాల్సిన అవశ్యకతను గుర్తించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మాల్యాల సర్పంచ్ బొట్ల జయ ప్రసాద్, రాష్ట్ర పద్మశాలి నాయకులు బోగ వెంకటేశ్వర్లు, మాల్యాల మండల అధ్యక్షుడు ముల్క మల్లయ్య, పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, కుల బంధువులు, నాయకులు పాల్గొన్నారు.





### వేములవాడను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో

# నడిపించేందుకు ప్రణాళిక ప్రకారం ముందుకు పోతున్నాం

❖వేములవాడ మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

❖పభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

❖4, 5వ వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వేములవాడ, ప్రభాతవార్త:





వేములవాడను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రణాళిక ప్రకారం ముందుకు పోతున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడలోని మహాలక్ష్మి కాలనీ 4, 5 వార్డుల పరిధిలో 45లక్షలతో సిసి రోడ్డు, సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. అనంతరం నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, తదనంతరం పలు కుల సంఘ భవన నిర్మాణం కోసం మంజూరు పత్రాలను సంఘ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేములవాడ నియోజక వర్గంలో గత సంవత్సరం 800కోట్లతో సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా వేములవాడ పట్టణ పరిధిలో సుమారు 45కుల సంఘాలకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. తిప్పాపూర్ 3వ బ్రిడ్జీ నిర్మాణం పనులు, కోరుట్ల బస్టాండ్ నుంచి చెక్కపల్లి బస్టాండ్ వరకు రోడ్డు నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. గతంలో కెసిఆర్ నా లగ్గం ఇక్కడే అయ్యింది ఏటా వంద కోట్లు ఇస్తానని ఇచ్చిన మాటలు తప్పి రాజన్న ఆలయ అభివృద్ధిని పక్కన పెట్టారని, కానీ సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో 150 కోట్లతో ఆలయ అభివృద్ధి విస్తరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. పట్టణ పరిధిలోని ప్రతి వార్డుల్లో 10లక్షలకు తక్కువ కాకుండా నిధులు మంజూరు చేసి సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. వేములవాడలో పలు అభివృద్ధి పనులకు 4కోట్ల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. వేములవాడ మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని, ఆ దిశగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# జగిత్యాల వార్త

# పేదలకు వరం గృహజ్యోతి పథకం

### -మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలా రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహజ్యోతి పథకం పేదలకు వరంలాంటిదని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చింతల నిర్మలరెడ్డి అన్నారు. ఆదివారం నిర్మలా రెడ్డి జగిత్యాలలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల కోసమే కాకుండా అన్నీ వర్గాల సంక్షేమానికి పాటుపడుతుందన్నారు.రాష్ట్రంలో ఇప్పటివరకు కొన్ని లక్షల కుటుంబాలకు గృహజ్యోతితో ప్రయోజనం పొందారని వారికి త్వరలోనే సొంతింటి కళ నెరవేరబోతుందని చెబుతూ ఇల్లులేని పేదలకోసం ప్రభుత్వం ఇప్పటికే వేలకోట్లు ఖర్చుచేస్తుందని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 కే సిలిండర్,గృహాల్లో 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, రైతు రుణమాఫీ, కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయానిది వంటి సంక్షేమ పథకాలతో దేశంలోనే తెలంగాణ ఆదర్శమని నిర్మలా రెడ్డి పేర్కొన్నారు.అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు గా భావించి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి వర్గం పనిచేస్తుందని చెబుతూప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నిర్మలరెడ్డి అన్నారు.

# కన్న తండ్రిని గెంటేసిన కొడుకు

### -ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన మేటకూరి కాంతయ్య అనే వృద్ధ తండ్రిని కన్నకొడుకు సురేష్,కోడలు మాధవి శనివారం రాత్రి తిట్టి బలవంతంగా ఇంట్లోంచి గెంటివేశారు.ధీంతో సదరు వృద్ధుడు సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు.తన ఇంటిలో రాత్రి ఆశ్రయమిచ్చి ఆదివారం ఉదయమే ఆ కొడుకు,కోడలు ఉంటున్న ఇంటికి హరి అశోక్ కుమార్ అసోసియేషన్ ప్రతినిధులతో వెళ్ళగా తలుపులు తీయక పోవడంతో వృద్ధుల సంరక్షణ చట్టం ప్రకారం 6 మాసాల జైలు శిక్షకు,జరిమానాకు గురవుతారని హరి అశోక్ కుమార్ హెచ్చరించడంతో తలుపులు తీశారు.అనంతరం వారికి కౌన్సెలింగ్ ఇవ్వడంతో ఆ వృద్ధున్ని ఇంటిలోకి తీసుకెళ్లి క్షమాపణ చెప్పి ,ఇక ముందు వెల్లగొట్టమని పోషణ,సంరక్షణ చూసుకుంటామని సమ్మతి పత్రం అసోసియేషన్ కు రాసిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథము,పి.సి.హన్మంత రెడ్డి,ఎమ్.డి.యాకూబ్,ప్రకాష్ రావు,కరుణ తదితరులు పాల్గొన్నారు.


### వేములవాడ మున్నూరు కాపు

### నిత్యాన్నదాన ట్రస్ట్ జగిత్యాలకు చెందిన

# దీటి అంజయ్య పటేల్ నియామకం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మున్నూరు కాపు నిత్యాన్నధాన సత్రం వేములవాడ వ్యవస్తాపక ట్రస్ట్ చైర్మన్ మరియు సభ్యులు కొండ దేవయ్య, కూరగాయల కొమురయ్య, కూరగాయల మల్లేశం, ఐలవేణి నర్సయ్య, బొందిల నర్సయ్య, నామాల పోశేట్టి,కొండ కనకయ్య, బొందిలమహేష్ లో సమావేశమై వేములవాడ మున్నూరు కాపు సంఘ నిత్యాన్నదాన సత్రం అబివృద్ధి లో భాగంగా 30 గదుల నిర్మాణం కోసం మరియు ట్రస్ట్ బోర్డు సభ్యులను పెంచుకునే తీర్మానం చేయగా దీనిలో భాగంగా జగిత్యాల పట్టణంకు చెందిన దీటి అంజయ్య పటేల్,....వంగల రమేష్ గార్లను..ట్రస్ట్ బోర్డు శాశ్వత సభ్యులుగా తీర్మానం చేసి సత్కారం చేశారు



# టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త):

నగరంలోని పద్మశాలి సంఘ భవనంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు..




జిల్లా అధ్యక్షుడు చిందం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ఆర్డీఓలు కుందారపు మహేశ్వర్, బొద్దుల గంగయ్య, నక్క శ్రీనివాస్, డీఆర్డీఓ డిప్యూటీ సీఈఓ మచ్చ గీత, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మామిడాల సురేందర్, పోపా అధ్యక్షుడు పోలు సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సహ అధ్యక్షుడు దీకొండ భూమయ్య, వొడ్నాల చంద్రమోళి, దాసరి రాజమల్లు,ఉపాధ్యక్షులు మిట్టపల్లి రాజేంద్రప్రసాద్, దూస రాజశేఖర్, అడెపు రాజేంద్ర ప్రసాద్, కొలిపాక కావ్య, గుడ్ల మమత,ప్రధాన కార్యదర్శి వంగ రవీందర్, కోశాధికారి మంచి కట్ల రవీందర్, కార్యవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# అభ్యంతరాలు లేకుండా మ్యాపింగ్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

నగరపాలక సంస్థ పరిధిలోని 66 డివిజన్ల ముసాయిదా ఎలక్ట్రోరల్ జాబితాపై వచ్చే అభ్యంతరాలను పూర్తి స్థాయిలో పరిశీలించాలని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం కరీంనగర్




నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డు ఆఫీసర్లతో జరిగిన సమావేశంలో అభ్యంతరాల పరిశీలన, వార్డుల వారిగా ఓటర్ల మ్యాపింగ్ పై చర్చించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ అధికారులతో మాట్లాడుతూ ప్రచురించిన ఎలక్ట్రోరల్ జాబితా పై వచ్చే అభ్యంతరాలను పూర్తి స్థాయిలో పరిశీలించి, ఎలాంటి లోటు పాట్లు జరగకుండా డివిజన్, పోలింగ్ బూత్ ప్రకారం మ్యాపింగ్ చేయాలన్నారు. జాబితాను డివిజన్ ఓటర్ల ప్రకారం ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని, సరైన పద్దతిలో ఓటర్ జాబితాను తయారు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

# సిపిఐ వందేళ్ళ సంబరాలుపార్టీల ఐక్యతే దేశానికి ప్రత్యామ్నాయం

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ళ ప్రస్థానంలో ప్రజాపోరాటాలు, ఉద్యమాలు, నిర్బంధాలు త్యాగాలతో కూడిన చరిత్ర అని, ప్రజల పక్షాన నిలబడి కొట్లాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి అన్నారు. కరీంనగర్ లో ఆదివారం కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ శతవసంతాల ముగింపు ఉత్సవాల సభకు పల్లా వెంకట రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక రెవెన్యూ గార్డెన్ లో జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సభలో పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26తో వందేళ్ళ పూర్తి చేసుకుందని, ఈ




దేశంలో వందేళ్ళ పూర్తి చేసుకున్న ఏకైక రాజకీయ పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. స్వాతంత్ర్య పోరాట అనంతరం తెలంగాణాలో రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దుం మొయినోద్దీన్ లాంటి కమ్యూనిస్టు పార్టీ నాయకులు తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని తెలిపారు. నిజాం కు వ్యతిరేకంగా పోరాడి ఈ ప్రాంతంలోని గ్రామాలను వెట్టి నుంచి విముక్తి చేసి లక్షల ఎకరాలు పంచిన చరిత్ర సిపిఐకుందని అన్నారు.కమ్యూనిస్టు పార్టీ నుంచి గెలిచిన ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజా ప్రయోజనాలు, ప్రజా సమస్యల పరిష్కారం ఎంతగానో కృషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయీకరణ,రాజభరణాల రద్దు వంటి కార్యక్రమాలు సిపిఐ పోరాటాల ఫలితంగా అమలయ్యాయన్నారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు దారదత్తం చేస్తోందని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని యధాతదంగా కొనసాగించాలని వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కలవేణ శంకర్, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి సదానందం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహా, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల ఫోరం అధ్యక్షురాలికి శాలివాహనుల సన్మానం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు, మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీతఅనిల్గౌడను శాలివాహన కుమ్మరి సంఘం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. సర్పంచ్తోపాటుగా వార్డు సభ్యులు దరిపల్లి రమ్య శ్రీని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత మాట్లాడుతూ గ్రామంలో అన్నివర్గాలకు అండగా ఉంటామన్నారు. కుమ్మరుల సమ!!స్యలు పరిష్కరిస్తామన్నారు. కుల వృత్తులను ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో శాలివాహన సంఘం అధ్యక్షుడు నాంపల్లి సమ్మయ్య, ఉపాధ్యక్షులు రాదరపు శ్రీనివాస్, దరిపల్లి కొమురయ్య, నాంపల్లి చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.






# మత్తడి తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి...

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

మండలం లోని పచ్చునూర్ గ్రామం లోని ఈదూల పెద్ద చెరువు మత్తడి తొలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని పచ్చునూర్ మత్స్యపారి



శ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పిల్లి లక్ష్మణ్ ఎల్ యం డి ఎస్. ఐ శ్రీకాంత్ గౌడ్ కు వినతి లో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చునూరు ఈదుల చెరువు పెద్ద మత్తడి తొలగించిన గ్రామానికి చెందిన ఉప్పులేటి సహదేవ్, ఉప్పులేటి శ్రీను, ఉప్పులేటి విశాఖ్ ఈ నలుగురు ఈదుల చెరువు పెద్ద మత్తడిని అక్రమంగా తొలగించినారు దీనివల్ల మత్స్యకార కుటుంబాలకు, గ్రామస్తులకు తీవ్ర నష్టం జరిగి 20 లక్షల వరకు నష్టపోయే ప్రమాదం ఉందని, ఆ మత్తడిని తిరిగి పునర్నిర్మాణం అయ్యే వరకు వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అడ్డుకునేందుకు వెళ్లగా తమ పై దాడికి దిగారని వీరి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# 41 ఏళ్ల సిపిఐ ప్రస్థానం.... అసంతృప్తితో సిపిఐ పార్టీకి రాజీనామా

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండల భారత కమ్యూనిస్ట్ పార్టీ మండల కౌన్సిల్ సభ్యులు, నవాబుపేట గ్రామ శాఖ సిపిఐ అధ్యక్షులు ఎలగందుల రాజయ్య తాను సిపిఐ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం రోజున ప్రభాత వార్తకు తెలిపారు. వారు ప్రభాత వార్త తో మాట్లాడుతూ తన రాజీనామా పత్రాన్ని పార్టీ మండల అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులకు ఆదివారం పంపినట్లు తెలిపారు. తాను 1984 నుండి సిపిఐ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేశానని, సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థి గా నవాబుపేట గ్రామ




ఉపసర్పంచ్ గా మూడు పర్యాయములు పనిచేశానని అన్నారు. ప్రస్తుతం పార్టీలో ప్రజా పోరాటాలు, పేద ప్రజలకు పార్టీ ద్వారా న్యాయం జరగడం లేదని, కేవలం ఉన్నత స్థాయి నాయకులు మాత్రమే పార్టీ ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా సంపాదించుకుంటున్నారని, అధికారం లో ఉన్న పార్టీ తో పొత్తులు పెట్టుకొని, ఎన్నికల సమయంలో స్వప్రయోజనాలు పొందుతున్న పార్టీ ఉన్నత నాయకులు మాత్రమే ప్రతి సారి లబ్ధి పొందుతున్నారని రాజయ్య అంటున్నారు. ఇలా దిన దినం పార్టీ ప్రతిష్టను దిగజార్చుతున్న నాయకత్వం పై విసుగు చెందిన నా 41ఏళ్ల సుదీర్ఘ సిపిఐ పార్టీ ప్రస్థానానికి దూరం కాదల్చాను. మనః స్ఫూర్తిగా పార్టీ సభ్యత్వానికి, పదవులకు రాజీనామా ప్రకటిస్తున్నట్లు ఎలగందుల రాజయ్య తెలుపుతున్నారు.

# పారమిత విజ్ కిడ్ కాంటెస్ట్ కి విశేష స్పందన

కరీంనగర్ రూరల్,(ప్రభాతవార్త):

కరీంనగర్ పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన విజ్ కిడ్ కాంటెస్ట్ 202526కి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుండి విశేష స్పందన లభించింది.ఈ కాంటెస్ట్ ని 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న పారమితేతర విద్యార్థులకు నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పాఠశాలల నుండి 5 నుండి 10వ తరగతి వరకు గల దాదాపు 3500 కి పైగా విద్యార్థులు ఈ పరీక్ష ని రాసారు. ఈ విజ్ కిడ్ కాంటెస్ట్ ముఖ్య ఉద్దేశ్యము పిల్లలను మ్యాథ్స్, సైన్స్ విభాగాలలో ప్రోత్సాహిం చడానికి, వారిలోని ప్రతిభను వెలికి తీయడానికి దోహదపడుతుంది.ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పదిమంది విద్యార్థులకు నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు,జ్ఞాపికలు అందజేయబడుతాయి. అన్ని తరగతులకు కలిపి మొత్తం నగదు పురస్కారం 4 లక్షల రూపాయలను అందజేస్తామని పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులలో సమగ్ర అభివృద్ధిని, నేర్చుకోవాలనే ఆసక్తిని, ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఈ పరీక్ష ను ప్రతీ సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రష్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షా శిబిరం విజయవంతం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా ఆదివారం రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించినట్లు హుజురాబాద్ ఎంవిఐ కంచి వేణు అన్నారు. ఈ శిబిరంలో ప్రభుత్వ కంటి వైద్యులు బొరగాల చొక్కయ్య వారికి కంటి పరీక్షలు నిర్వహించి పలు




సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలను నివారించడానికి స్పష్టమైన కంటి చూపు యొక్క ప్రాముఖ్యత అవసరమన్నారు. అందువల్ల డ్రైవర్లు తరచుగా తమ కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని, అశ్రద్ధ చేస్తే అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. కంటి చూపు లోపం వల్ల అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అందువల్ల రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మత్తు పదార్థాలు, నిద్రలేమి వల్ల కంటి చూపు పై పడే ప్రభావం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డు సురేష్, డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్యులు ప్రజా ప్రతినిధులుగా రాణించాలి....

### -- జిల్లా అధ్యక్షుడు

వీణవంక, ప్రభాత వార్త:

ఆర్య వైశ్యులు రాజకీయాల్లో కొనసాగుతూ ప్రజా ప్రతినిధులుగా రాణించాలని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు కన్న కృష్ణ అన్నారు. శనివారం వీణవంక మండల కేంద్రములో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు, ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ రామిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇటీవల ఎన్నికల్లో సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన మండలంలోని గంగారం గ్రామానికి చెందిన ఆర్యవైశ్య కులస్తురాలైన తనకు సంధ్య, సందీప్ లను జిల్లా ఆర్యవైశ్య మహాసభ సంఘం, వాసవి క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడితో పాటు సంఘ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా ఆర్య వైశ్యులు ప్రజా ప్రతినిధులగా పోటీ చేస్తే విభేదాలు విడనాడి, గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ గా గెలుపొందిన సంధ్య, సందీప్ ఒకే కుటుంబంగా ఉండి గెలుపొందడం జిల్లా ఆర్య వైశ్యులకు గర్వ కారణమన్నారు. అనంతరం ఇంటర్ నేషనల్ వాసవి క్లబ్, వనిత, వాసవి, క్వీన్స్, వనిత క్లబ్ ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. అధ్యక్షులుగా అల్లెంకి రమేష్, రామిడి విజయ లక్ష్మి, ప్రధాన కార్యదర్శులుగా అల్లెంకి సాంబ మూర్తి, రామిడి మాధవి, కోశాధికారులుగా చందా రవీందర్, మంచాల ఉమాదేవిగా ఎన్నికకాబడ్డారు. అనంతరం గంగారం సర్పంచ్ సంధ్య ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ పరిపాలన విభాగపు ఉపాధ్యక్షుడు సిరిపురం రాజేష్, జిల్లా గవర్నర్ పుల్లూరి బాలమోహన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.




## నిన్న జరిగిన సర్పంచుల ఎన్నికల్లో ఓట్లు వేశాం...

### -- రేపు జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓట్లు వేస్తాం...

### -- బోగస్ ఓటర్లు...

### -- అధికారుల నిర్లక్ష్యం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక వ్యక్తికి ఒకే ఓటు అన్న సిద్ధాంతాన్ని ఎన్నికల కమీషన్ ప్రతిష్టాత్మకంగా తీసుకోని అమలు చేస్తున్నప్పటికి కింది స్థాయిలో స్థానిక అధికారుల నిర్లక్ష్యం వల్ల ఒక వ్యక్తి పలు చోట్ల ఓటు హక్కు కలిగి ఉండడంతో అటు పట్టణాలలో... ఇటు గ్రామాలలో పలుమార్లు ఓటు వినియోగించుకుంటున్నారు. దీని వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థకు తూట్లు పడుతుండడంతో కొందరు అసమర్థ నాయకులు ఎన్నికవుతున్నారు. దీని పై పలువురు ఫిర్యాదులు చేసినా నేటికి పట్టించుకున్న నాథుడే కరువైన సంఘటన కరీంనగర్ జిల్లా హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో ఫిర్యాదులు వెల్లివెత్తున్నాయి. జమ్మికుంట మున్సిపల్ ఓటరు జాబితాలో



భారీగా బోగస్ ఓట్లు ఉన్నాయని కంకణాల రమాదేవి అధికారులకు ఫిర్యాదు చేశారు. 28వ వార్డులో ఓ ఇంటి యజమానులకు తెలియకుండానే 14 కొత్త పేర్లు చేర్చారని, ఒకే వార్డులో సుమారు 180కి పైగా అక్రమ ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల వారికి నిబంధనలకు విరుద్ధంగా మున్సిపాలిటీలో ఓటు హక్కు కల్పించారని మండిపడ్డారు. చత్తీస్‌ఘడ్, బీహార్, మహారాష్ట్ర లాంటి ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చి ఉపాధి కోసం వలస వచ్చినటువంటి కూలీలకు కూడా కొంతమంది ఇంటి నెంబర్లు వేసి అక్రమ ఓట్లను నమోదు చేపించారని, వాటిని వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ లోపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో నిజాయితీగా పని చేయాల్సిన బూతు స్థాయి అధికారులు కొంతమంది ఇచ్చేటువంటి లోపకారి ఒప్పందాలు చేసుకొని వారికి అనుగుణంగా ఓటర్ లిస్టును తయారు చేపిస్తున్నారని, అలాంటి బిఎల్ఓ లపై ఉన్నతాధికారులు చట్టపరమైనటువంటి చర్యలు తీసుకొని వారిని తొలగించాలని కోరారు గతంలో కొంతమంది ఇలాంటి బోగస్ ఓట్లతోనే గెలుపొందారని వీటిపై ఆర్డిఓ, కలెక్టర్ ఎన్నికల కమిషనర్ కి ఫిర్యాదు చేసినప్పటికీ కొన్ని ఓట్లను మాత్రమే తొలగించి మిగతా ఓట్లు అలాగే కొనసాగుతున్నాయని, తప్పులతడకగా ఓటర్ లిస్టు ఉందని ఎద్దేవా చేశారు. కొంతమంది మున్సిపాలిటీ పరిధిలో వార్డులు మారినప్పటికీ ఇదే వార్డులో వారికి ఓటు హక్కు కల్పించాలని, కొంత మంది అద్దెకు ఉండేటువంటి కుటుంబాలు వేరే ప్రాంతాల్లో నివసిస్తున్నప్పటికి వారి ఓట్లు తొలగించకుండా యధావిధిగా ఓటర్ లిస్టులో కొనసాగుతున్నాయని, అధికారులు వెంటనే తాము ఇచ్చేటువంటి లిస్టు ప్రకారం వారి ఓట్లను తొలగించాలని అధికారులకు ఫిర్యాదు చేశారు.

## కేరళ పాఠశాల విజ్ఞాన యాత్ర...

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కోరుట్లలోని కేరళ హై స్కూల్ విద్యార్థులు యూకేజీ నుండి ఆరవ తరగతి వరకు తమ ఉపాధ్యాయులతో కలిసి కరీంనగర్ మల్టీపర్పస్ పార్క్ లో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ - విజ్ఞాన విహార యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రెసిడెంట్ ఎం.ఏ. బారీ, ప్రత్యేక అతిథిగా అడ్వకేట్, సోషల్ వర్కర్ దొంతుల వాణి రవీందర్ హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలను పరిశీలించి ప్రాథమిక శాస్త్ర విజ్ఞానం పొందారు. ఈ విజ్ఞాన విహార యాత్ర ద్వారా పిల్లలు శాస్త్ర విషయాలను ఆసక్తిగా నేర్చుకోవడంతో పాటు ఎంతో ఆనందంగా గడిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో జ్ఞానాన్ని, ఆసక్తిని పెంపొందిస్తాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ మిస్ సేలిన్ తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

## విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యం

### -- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

### -- సీనియర్ ఉద్యమ నేత పలకల ఈశ్వర్ రెడ్డి అభినందన సభ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

విద్యారంగం ప్రభుత్వ ఆధీనంలో ఉండి, ప్రజాతంత్ర పద్ధతిలో అందించినప్పుడే సమాజంలో నిజమైన మార్పు వస్తుందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్, సీనియర్ ఉద్యమ నాయకులు పలకల ఈశ్వర్ రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా హుజూరాబాద్ లో ఏర్పాటు చేసిన విద్యా సదస్సు, అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... నేడు విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉందని కోదండరాం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యారంగం కుచించుకుపోతూ, కార్పొరేట్ శక్తులు విస్తరించడం సమాజానికి తిరోగమన సంకేతమని ఆయన పేర్కొన్నారు. విద్య ద్వారానే




ప్రశ్నించే తత్వం వస్తుందని, అందుకే పాలకులు ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. స్కిల్ యూనివర్సిటీకి ప్రైవేటు పారిశ్రామికవేత్తను ఛాన్సలర్‌గా నియమించడమే ఇందుకు నిదర్శనమన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల రీడిజైనింగ్, భారీ వ్యయం వల్ల రాష్ట్రం అప్పుల పాలు కావడమే నేడు ఉద్యోగుల బకాయిలు చెల్లించలేని స్థితికి కారణమని ఆయన విశ్లేషించారు. ఈశ్వర్ రెడ్డి కేవలం ఉపాధ్యాయునిగానే కాకుండా, సామాజిక మార్పు కోసం మరియు తెలంగాణ ఉద్యమం కోసం నిరంతరం శ్రమించిన గొప్ప పోరాటయోధుడని కొనియాడారు. సదస్సులో ప్రధాన వక్తగా పాల్గొన్న వీక్షణం సంపాదకులు ఎన్. వేణుగోపాల్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రచారం చేస్తున్న " తెలంగాణ రైజింగ్ - 2047 " లో విద్యారంగానికి సరైన ప్రాధాన్యత లేదని విమర్శించారు. అప్పటి చంద్రబాబు నాయుడి " విజన్ - 2020 " లాగే నేటి ప్రభుత్వ విధానాలు కూడా ప్రజలను భ్రమల్లో ముంచుతున్నాయని, వీటి వల్ల పెట్టుబడిదారులకే లాభమని ఆయన స్పష్టం చేశారు

డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలు పేరుకుపోయాయని, ప్రభుత్వం చిత్తశుద్ధితో వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యా రంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచకుండా పథకాలు ప్రకటించడం వల్ల ప్రయోజనం లేదని ఆయన పేర్కొన్నారు.

-- పుస్తకావిష్కరణ...

ఈ సందర్భంగా కోదండరాం చేతుల మీదుగా "ఉద్యమాల ఉపాధ్యాయుడు పలకల ఈశ్వర్ రెడ్డి" ప్రత్యేక సంచికను విడుదల చేశారు. ఈ సభలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆవాల నరహరి, చకినాల రామ్ మోహన్, వీక్షణం సంపాదకులు వేణుగోపాల్, డాక్టర్ ఎం. గంగాధర్, పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి సమగ్ర అభివృద్ధే లక్ష్యం

* నాణ్యత ప్రమాణాలతో బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలి
* పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు
* రూ.కోటితో బిటి రోడ్డు నిర్మాణంకు శంకుస్థాపన

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి సమగ్ర అభివృద్ధే లక్ష్యం ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలంలోని హన్మంతునిపేట గ్రామంలో సమ్మక్క సారలమ్మల గద్దెల వరకు రూ.కోటితో చేపడుతున్న బిటి రోడ్డు నిర్మాణానికి ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సహకరించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. నాణ్యత ప్రమాణాలతో బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని సూచించారు. అనంతరం పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హాకా ఫార్మర్ సర్వీస్ సెంటర్‌ను



స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడాల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూగిల్లా మల్లయ్య, సంపత్ రావు, కుమార్ గౌడ్, రాజయ్య, శ్రీనివాస్, సంపత్, నాయకులు, కార్యకర్తలున్నారు.

# సెక్యూరిటీ గార్డులకు భద్రత, సేఫ్టీ టూల్స్ కల్పించాలి

## సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) డిమాండ్

గోదావరి ఖని, ప్రభాత వార్త:

సింగరేణి ఆర్జీ-వన్ ఏరియాలో విధులు నిర్వహిస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డులపై దాడులకు పాల్పడుతున్న డ్రగ్స్, గంజాయి ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆర్జీ-వన్ ఏరియా అధ్యక్షులు ఎం.ఎ. గౌస్ డిమాండ్ చేశారు. దాడుల్లో గాయపడిన సెక్యూరిటీ సిబ్బందికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు, వారి భద్రతకు తక్షణ చర్యలు చేపట్టాలని యాజమాన్యాన్ని కోరారు. ఆదివారం సింగరేణి ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సెక్యూరిటీ గార్డులను ఆయన పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. శనివారం స్థానిక సీఎస్‌పీ-వన్ వద్ద కొంతమంది డ్రగ్స్, గంజాయి ముఠాలు తచ్చాడుతుండగా, వారిని అక్కడి నుంచి వెళ్లగొట్టేందుకు వెళ్లిన సెక్యూరిటీ సిబ్బందిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని తెలిపారు. యాజమాన్యం ఇద్దరు పని చేయాల్సిన చోట ఒక్కరినే విధుల్లో పెట్టడం వల్ల సరైన రక్షణ లేకుండా సెక్యూరిటీ గార్డులు పనిచేయాల్సి వస్తోందని ఆయన



విమర్శించారు. సేఫ్టీ టూల్స్, రక్షణ పరికరాలు అందించకపోవడం వల్లే ఇలాంటి దాడులకు వారు గురవుతున్నారని ఆరోపించారు. వెంటనే సెక్యూరిటీ గార్డుల సంఖ్యను పెంచాలని, అవసరమైన రక్షణ సామగ్రిని అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గనులు, డిపార్ట్‌మెంట్ల సమీప ప్రాంతాల్లో తిరుగుతూ సెక్యూరిటీ సిబ్బందిపై దాడులు చేస్తున్న డ్రగ్స్, గంజాయి మాఫియాను అరికట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సెక్యూరిటీ గార్డుల ప్రాణాలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యానిదే కాకుండా ప్రభుత్వానిదని ఆయన స్పష్టం చేశారు.

## నేడు రాజకీయ ప్రతినిధులతో సమావేశం

గోదావరి ఖని, ప్రభాతవార్త:

రామగుండం నగర పాలక సంస్థ ముసాయిదా ఓటరు జాబితా పై చర్చించుటకు సోమవారం ఉదయం 11 గంటలకు రికగ్నైజ్డ్, రిజిస్టర్డ్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమీషనర్ జె.అరుణ శ్రీ తెలిపారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా సమర్పించాలని ఆమె కోరారు.

## పాత్రికేయునికి పెద్దపల్లి ఎంపీ పరామర్శ

రామగిరి, ప్రభాతవార్త:



కమాన్‌పూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ పాత్రికేయుడు బండ సాయి శంకర్‌ను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆదివారం పరామర్శించారు. సాయి శంకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా విషయం తెలుసుకున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ జూలపల్లిలోని సాయి శంకర్ ఇంటికి వెళ్లి పరామర్శించి, ప్రమాద జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. సాయి శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కమాన్‌పూర్ ప్రెస్ క్లబ్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎంపీకి స్థానిక పాత్రికేయులు వినతి సమర్పించారు. ఆయన వెంట మాదాసు విజయ్, రవి, పాత్రికేయులు జబ్బర్ ఖాన్, గాది బాలయ్య, దండేకృష్ణ తదితరులున్నారు.

## నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్

గోదావరి ఖని, ప్రభాత వార్త:





రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం 6,7,8, 1,24 ,31 డివిజన్లలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ),నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ సిబ్బందికి సూచనలు చేశారు. నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , సంపత్ పర్యవేక్షి ంచారు. జవాన్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ భూమేష్‌కు ఘనంగా సన్మానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని ఐత్రాజ్ పల్లి సర్పంచి దీకొండ భూమేష్ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందగా చిన్ననాటి, పదో తరగతి మిత్రులు ఆదివారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మెమొంటోను అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. గత కొన్ని ఏళ్లుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు అందిస్తూ నిరుపేదలైన ఎంతోమందికి అండగా నిలుస్తున్నారని, ఐత్రాజ్పల్లి శ్రీ సీతారాముల దేవాలయ చైర్మన్ గా సైతం సేవలు అందిస్తున్నారని కొనియాడారు. రానున్న రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భైరగోని విజయలక్ష్మి, భారతి, గీత, రాజ్యలక్ష్మి , అరుణ, సునీత, వెంకన్న పటేల్, శ్రీనివాస్, దేవరాజ్, శ్రీనివాస్ రెడ్డి, ఓంకార్, రామ్మోహన్, ధర్మారెడ్డి, గౌతం, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అల్ ఇండియా పోలీస్ వాలీబాల్ పోటీలకు ఎంపిక

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి గ్రామానికి చెందిన సుల్తాన్ సాగర్ రామగుండం కమిష నరేట్‌లో ( ఏఆర్) కానిస్టేబుల్‌గా వి ధులు నిర్వహిస్తున్నాడు. ఈ సంద ర్భంగా ఇటీవలే జరిగిన అల్ ఇండియా పోలీస్ వాలీబాల్ సెలెక్షన్ లో సెలెక్ట్ కావడం జరిగింది. కేరళ రాష్ట్రం లోని తిరువనంతపురంలో జరుగ బోయే అల్ ఇండియా పోలీసు జట్టుకి తెలం గాణ నుంచి ప్రతినిత్యం వహి స్తున్నారు. అతని సెలెక్షన్ పట్ల గ్రామ ప్రజలు గ్రామానికి పేరు తెచ్చినందుకు గర్వకారణముగా సీనియర్ క్రీడాకారులు అమరగాని గంగాధర్,కమలాకర్‌రెడ్డి, వెంకటేష్,కాజామియా, సతీష్,రాజు,శేఖర్, మహేష్, రాకేష్‌లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అతనిని గ్రామ యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

## గీత కార్మికుడికి నిత్యవసర సరుకుల అందజేత

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన రంగు రాజు గౌడ్ గత నెల క్రితం గీత వృత్తి రీత్యా తాటిచెట్టు పై నుంచి జారీ పడడంతో గాయపడగా అతని కుటుంబ దీనస్థితిని గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ సతీష్ గౌడ్ ఎగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు ఎగోలపు సదయ్య గౌడ్‌కు వివరించారు. వెంటనే స్పందించిన సదయ్య గౌడ్ రంగాపూర్ గ్రామంలోని రంగు రాజు గౌడ్‌ను వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో రంగాపూర్ గ్రామ ఉప సర్పంచ్ కొండ శ్రవణ్ గౌడ్, వార్డు మెంబర్ కొయ్యడ సది గౌడ్, న్యాలం తిరుపతి గౌడ్, బొంగొని రాయమల్లు గౌడ్, జున్నూరు ఆంజనేయులు గౌడ్, మహేష్ గౌడ్ తదితరులున్నారు.



## ముత్యంపేట పద్మశాలి సంఘం అధ్యక్షులుగా కొండ బత్తిని త్రినాథ్

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా, ముత్యంపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ గా కొనసాగిన కొండ బత్తిని త్రినాథ్ ను సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నారు, ఉపాధ్యక్షులుగా చెట్టుపల్లి చక్రధర్, ప్రధాన కార్యదర్శిగా బాలే నవీన్, సంయుక్త కార్యదర్శి గా బాలే మధు, కోశాధికారిగా వేముల రవీందర్, గౌరవ అధ్యక్షులుగా గడ్డం రమేష్, మన సలహాదారులుగా సామల దేవ రాజం, కార్యవర్గ సభ్యులుగా కట్కూరి రమ్య వెంకటేశం, బాలే నవ్య భాస్కర్, కొండబత్తిని కవిత సురేష్, గడ్డం కృష్ణ హరి, మంచాల చంద్రశేఖర్ లు ఎన్నికయ్యారు

## ఉపాధ్యాయురాలు కు ఉత్తమ అవార్డు



మల్యాల , ప్రభాతవార్త

మల్యాల మండలం తాటిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మల్యాల మండల కేంద్రం చెందిన భూక్య స్వర్ణలత కు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు దక్కింది. తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లాలోని 20 మండలాలలో మండలానికి ఒక ఉత్తమ మహిళ ఉపాధ్యాయ అవార్డులను ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా మల్యాల మండలంలో తాటిపల్లి జెడ్పి హైస్కూల్లో విధులు నిర్వహిస్తున్న స్వర్ణలత ఎంపికైంది.కాగా,ఈ అవార్డును రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బిఎస్ లతా (రెవెన్యూ) రాజ గౌడ్ (లోకల్ బాడీ), జిల్లా విద్యాధికారి రాము, తదితరులు పాల్గొన్నారు.కాగా, ఉత్తమ అవార్డు అందుకున్న స్వర్ణలతను మల్యాల మండల విద్యాధికారి జయసింహారావుతోపాటు మండలంలోని ప్రజాప్రతినిధులు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ లో చేరిన రాజారం సర్పంచ్ విజయ్

మల్యాల/ ప్రభాతవార్త


మల్యాల మండలం రాజారాం గ్రామ యువ సర్పంచ్ గుర్రం విజయ్ ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్



పార్టీలో చేరారు, సర్పంచ్ విజయ్ తో పాటుగా గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ బక్కశెట్టి శ్రీనివాస్, వార్డు సభ్యులు గుర్రం లత రాజు, గుర్రం నాగమ్మ శంకర్, శివరాత్రి రాజలింగు, గుర్రం రాజలింగం, వెంకట నరసమ్మ, ప్రవళిక తిరుపతి, పిట్టల వెంకటేశం, శివరాత్రి రాజవ్వ, మ్యాదరిజమున ల తో పాటు 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే సత్యం కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ తోనే సాధ్యమని, ప్రభుత్వం సంక్షేమ పథకాలు,అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు, కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, ముత్యంపేట సర్పంచ్ దారం ఆదిరెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్, నేరెళ్ల సతీష్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్, వెలుమా లక్ష్మారెడ్డి, ఎడిపల్లి రాజిరెడ్డి, రాజ్జార నాయకులు గుర్రం చంద్రయ్య, బక్ శెట్టి మహేష్, గుర్రం అంజయ్య పాల్గొన్నారు,

## శ్రీ సూర్య ధన్వంతరి ఆలయ చైర్మన్ గా రామలింగారెడ్డి

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల సింగిల్ విండో మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు ముత్యాల రామ్ లింగారెడ్డి ఆదివారం జగిత్యాల లోని శ్రీ సూర్య ధన్వంతరి ఆలయ చైర్మన్ గా ఎన్నికయ్యారు, ఆయన నియామకం పట్ల మల్యాల మండలంలోని పలు సంఘాల నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా రామలింగ రెడ్డి ని పూల మొక్క,శాలువాలతో ఘనంగా సన్మానించారు,

## సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ అధ్యక్షునిగా చీకట్ల లచ్చయ్య

చొప్పదండి ప్రభాతవార్త,




చొప్పదండి పట్టణంలోని సమ్మక్క సారలమ్మ జాతర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జాతర కమిటీ అధ్యక్షునిగా చీకట్ల లచ్చయ్య ప్రధాన కార్యదర్శిగా నలుమాచు రామకృష్ణ కోశాధికారిగా ఎలిగేటి తిరుపతి గౌరవ అధ్యక్షులుగా ఇప్పనపల్లి సాంబయ్య ఉపాధ్యక్షులుగా కటకం భూమయ్య గుర్రం మల్లారెడ్డి బుర్ర మల్లేశం సంయుక్త కార్యదర్శి గా పొన్నం శంకరయ్య వడ్లూరి సుధాకర్ తదితరులు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా చీకట్ల లచ్చయ్య మాట్లాడుతూ సంఘ సభ్యులతో కలిసి జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు వారి ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు

## మల్యాల మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు గౌడ్ అనారోగ్యంతో మృతి

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ గా రెండుసార్లు కొనసాగిన కరబూజ ఆంజనేయులు గౌడ్ ఆదివారం మృతి చెందారు, ఆయన గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, ఆదివారం కరీంనగర్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు, మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల చైర్మన్ గా, శ్రీ వాణి విద్యాలయం వ్యవస్థాపక అధ్యక్షుడుగా కూడా పదవులన లంకరించి సేవలందించారు, కాగా, ఆంజనేయులు గౌడ్ మరణ వార్త తెలియగానే మాజీమంత్రి , బిఆర్ఎస్ నాయకులు రాజేశం గౌడ్, మల్యాల సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సుదర్శన్, ముత్యంపేట సర్పంచ్ ఆదిరెడ్డి, తోపాటు బావు గంగాధర్ గౌడ్, కస్తూరి మహేష్, ప్రభాకర్ తోపాటు గీతా కార్మిక సంఘం, వివిధ కుల సంఘాల నాయకులు, అంతిమయాత్రలో పాల్గొన్నారు,

## పౌష్టికాహారాన్ని పంపిణీ చేసిన సర్పంచ్ పాపారావు



మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం మానాల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పరిధిలోని లబ్ధిదారులకు మానాల గ్రామ సర్పంచ్ బలమూరి పాపారావు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, చిన్నారులు , గర్భిణీలు, తల్లులు కు పౌష్టికాహారం లేకుండా సక్రమంగా పంపిణీ చేయాలని అంగన్వాడీ నిర్వాహకులను కోరారు, అంతేకాకుండా పోషకాహారం లోపించకుండా ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం, పాలు, గుడ్లను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు, కార్యక్రమంలో ఉప సర్పంచ్ జమున, హెల్త్ సూపర్వైజర్ రమణమ్మ,ఏఎన్ఎం రమ, అంగన్వాడీ టీచర్లు రత్నకుమారి, గంగ భవాని, ఆశ వర్కర్లు సునీత, సుజాత పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ముత్యాల కొమురెల్లారెడ్డి

చొప్పదండి : ప్రభాతవార్త, .



చొప్పదండి పట్టణంలోని రెడ్డి సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం ఏకగ్రీవంగా నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా ముత్యాల కొమురెల్లా రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా కొత్త దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మారు తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కాటిపెల్లి రాజేశ్వర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా గుర్రం వెంకటరమణారెడ్డి, కోశాధికారిగా గుర్రం రమణారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కొత్త రవీందర్ రెడ్డి, గుర్రం మల్లారెడ్డి, గుర్రం శ్రీపాల్ రెడ్డి, గుర్రం మల్లారెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులను రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. తన ఏకగ్రీవ నియామకానికి సహకరించిన రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులకు కొమురెల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



చొప్పదండి ప్రభాతవార్త,

మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన మేకల లచ్చవ్వ గత కొద్ది రోజుల కిందట మృతిచెందగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కుటుంబ సభ్యులను పరామర్శించారు మృతురాలి కుమారుడు మేకల శ్రీనివాసులు కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ సందర్భంగా సంతాపం తెలిపి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ కిసాన్ మోర్చా అధ్యక్షులు పురం రాజేశం జిల్లా అధికార ప్రతినిధి కొట్టె అశోక్ మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న కట్టే కోల లచ్చయ్య పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకి నిత్యావసర సరుకుల పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణ కేంద్రానికి చెందిన 5 వ వార్డు కు చెందిన పెద్దెల్లి సుధీర్ ,మల్లారపు నారాయణ లు ఇటీవల మృతి చెందడంతో చల్ల అనూష్ ఆ కుటుంబాలను సందర్శించి పరామర్శించి వారికి నిత్యావసర సరుకులు అంద చేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

# కొత్త సర్పంచులకు కోతుల సమస్య

**-ఎన్నికల్లో ప్రధాన హామీ ఇదే**

**-మాట నిలబెట్టుకోవాలని జనం పట్టు**

చందుర్తి ప్రభాతవార్త:



కొత్త సర్పంచులకు గ్రామాల్లో కోతుల సమస్య మొదలైంది. ఇటీవల గెలిచి బాధ్యతలు స్వీకరించారో లేదో ఊళ్ళల్లో కోతులను ఎప్పుడు పట్టిస్తారనే ప్రశ్నలు జనం నుంచి ఎదురవుతున్నాయి. గ్రామాల్లో కోతులు వీధి కుక్కలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను అవకాశంగా మలుచుకోని ఇటీవల జరిగిన ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులు ఓట్లు సంపాదించారు. సర్పంచ్ గా గెలిస్తే గ్రామంలో కోతులు,వీధి కుక్కల బెడదను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తమ మ్యానిఫెస్టోలో దీన్నే ప్రధాన సమస్యగా పేర్కొన్నారు.ఎన్నికలు ముగిసి గెలుపొందిన కొత్త సర్పంచులు పాలన ప్రారంభించారు.ఇంకేముంది కోతులను తక్షణమే పట్టించి దూరంగా పంపేయాలన్న డిమాండ్ ను ప్రజలు వారి దృష్టికి తీసుకెళ్తున్నారు. ఏది చేసినా చేయకపోయినా కోతులు, వీధి కుక్కల గోసను వెంటనే తీర్చి ఓటేసి గెలిపించినందుకు ఇచ్చిన హామీని నెరవేర్చాలనే పట్టు కొత్త సర్పంచులకు మొదలైంది. దీనికి తోడు గ్రామాల్లో కుక్కల బెడద ప్రధాన సమస్యగా మారుతుంది.ఇటీవల చందుర్తి మండల కేంద్రంతో పాటు, మల్యాల,మూడపల్లి నర్సింగాపూర్ గ్రామాలలో శునకాలు స్వైర విహారం చేయడంతో పలువురికి తీవ్ర గాయాలైన ఘటనలు మరువకముందే వారం రోజుల క్రితం ఆశిరెడ్డిపల్లె గ్రామంలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై కుక్కలు



దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి.

**-రైతులకు శాపం.. పంట పొలాల ధ్వంసం**

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కోతుల బెడద రైతులకు శాపంగా మారింది. నిత్యం జనావాసాల్లో ఎటు చూసినా కోతులే దర్శనమిస్తున్నాయి. అటు పంట పొలాలను నాశనం చేసి, రైతులను ఆర్థికంగా దెబ్బతీస్తున్నాయి. మొక్కజొన్న, కూరగాయలు,కంది,వేరుశనగ, పండ్ల మొక్కలతో పాటు ఆహార పంటలను కోతులు ధ్వంసం చేస్తున్నాయి.మొదట్లో కోతులు పత్తి చేను జోలికి వెళ్లకపోయేది. ఇప్పుడు పత్తి గూడు కట్టే దశలో కాయల్ని కొరికి పారేస్తున్నాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ప్రకృతి వైపరీత్యంతో ఏర్పడే నష్టం కన్నా కోతుల మందపడి చేసే నష్టమే ఎక్కువ ఉందని రైతులు వాపోతున్నారు.దీంతో వ్యవసాయ దిగుబడి తగ్గడానికి కోతుల బెడద కూడా ఓ రకమైన కారణమని తెలుస్తుంది.



**-కోతుల సమస్య పరిష్కరించాలి**

**లంబ మల్లేశం, మూడపల్లి**

పంట పొలాలు,ఇండ్లలోకి చేరి కోతులు అపార నష్టాన్ని కలిగిస్తున్నాయి.జనాభాసాల్లో చేరి దాడులు చేయడంతో పాటు ఇంటి పైకప్పును తొలగిస్తున్నాయి.నూతనంగా ఎన్నికైన సర్పంచులు కోతుల సమస్యను పరిష్కరించాలి.

# తెలంగాణ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ సత్తాచాటాలి

పార్టీకి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

ఎన్ఆర్ఐ సింగం ప్రసాద్‌తో పాటు వంద మంది బీఆర్ఎస్‌లో చేరిక

మల్కపేటలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన

చల్మెడ లక్ష్మీనరసింహారావు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



తెలంగాణ కేవలం కేసీఆర్ తోనే అభివృద్ధి సాధ్యమని,రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీదే అధికారమని, ప్రతి కార్యకర్త పార్టీకి అండగా ఉంటూ సైనికుల్లా పనిచేయాలని వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని మ్కలపేట గ్రామంలో ఆదివారం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నిజామాబాద్ గ్రామానికి చెందిన ఎన్ఆర్ సింగం ప్రసాద్‌తో పాటు అదే గ్రామానికి చెందిన వంద మంది యువకులు, మల్కపేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్ పార్టీలోకి చేరగా బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ గత పదేండ్ల క్రితం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లో గుండెల్లో నిలిచిపోయాయని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ల పాలనలో ప్రజలకు చేసేంది ఏమిలేదని విమర్శించారు. గ్రామాగ్రామాలన సర్వేలల్లో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పనులను గుర్తు చేయడంతో పాటు కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని అకాంక్షి స్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధానంగా మండలంలో మల్కపేట రిజర్వాయర్ నిర్మించి కాళేశ్వర జలాలలు తీసుకువచ్చి లక్ష ఎకరాల మాగాణికి సాగు నీరందంచిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు మల్కపేట రిజర్వాయర్‌కు సంబంధించి కాలువలు కూడా పూర్తి చేయాలేదని దుయ్యబట్టారు. కనీసం రైతులకు సాగునీటి కోసం 3టీఎంసీల నీటిని రిజర్వాయర్‌లోని నింపాలని బీఆర్ఎస్ పార్టీ ప్రెస్ మీట్ పెట్టి చెపితే తప్ప వాళ్ల నీళ్ల నింపే పరిస్థితి లేదని పేర్కొన్నారు. అంతేకాకుండా అలవీ గాని హామీలు ఇచ్చి గ్యారెంటి కార్డు అని ప్రచారం చేసి ఇప్పటి వరకు ఏఒక్క హామీని కూడా నేరవేర్చాలేదని మండిపడ్డారు. ప్రజాపాలనలో ప్రజలకు బాకీ ఉన్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా మాసి ఊసి మారేడు కాయ చేయడం, ఇది చేస్తాం అది చేస్తామని చెప్పి అబద్ధపు మాటలు చెప్పి ప్రజలను మోసం చేశారని గుర్తుచేశారు. అందుకే గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి అదరణ కరువయ్యిందని, కాంగ్రెస్ పార్టీ పేరు చేపితేనే ప్రజలు మండిపడుతున్నారన్నారు. దీంతో స్వచ్ఛంధంగా యువకులు, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ గులాబి జెండా ఎగరవేస్తుందని అశాభావం వ్యక్తం చేశారు. సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు కుంటెల్లి నాగరాజు, సర్పంచ్‌లు మల్యాల స్వామి, మంతెన గీతాంజలి, అవురం మానస, కోల స్వాతి, సీనియర్ నేతలు న్యాలకొండ రాఘవరెడ్డి, సంకినేని రామ్మోహన్‌రావు, చంద్రయ్యగౌడ్, మంతెన సంతోష్, జిన్న అనిల్, అవురం శరత్, కోల శ్రీనివాస్, వంశీ, భూంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి :సింగం ప్రసాద్**

నిజామాబాద్‌గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కేసీఆర్ చేసిన అభివృద్ధే గ్రామాలలో కనబడుతుంది. కేసీఆర్ విద్య, వైద్యం సాగునీరు, ఉద్యోగాలతో పాటు ప్రతి సంక్షేమ ఫలం ఇంటికి చేరేలా చేశారన్నారు. కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది. భవిష్యత్‌లో కూడా కేసీఆర్ సీఎంగా ఉంటానే తెలంగాణ రాష్ట్రం అభివృద్ది చెందుతుందని లక్ష్యంతో వంద మంది యువకులతో పార్టీలో చేరాను. పార్టీని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేయడంతో పాటు కేటీఆర్, చల్మెడ నాయకత్వంలో ముందుకు వెళ్తాను. రానున్న ఎన్నికలలో సత్తాచాటేలా కృషి చేస్తాను. పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉంది.




## కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌కు ఘన సన్మానం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా ఉన్న కొత్తపల్లి శ్రీనివాస్ ఇటీవల జరిగిన రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వేములవాడ కెమిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు కొనసాగిస్తున్న తాను జిల్లా కెమిస్టు సమస్యల పట్ల ఎప్పటికప్పుడు అంకితభావంతో పనిచేసే అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు, జిల్లా కోశాధికారి రైకన్నపేట శ్రీనివాస్, కెమిస్ట్ లు నగుబోతు రమేష్, బోడ్ల అజయ్, సరిపెల్లి మల్లేశం, చీకటిమల్ల శ్రీనివాస్, కొండసాని రాజేష్, గంప రాజేందర్, ప్రశాంత్, రవి, బుచ్చిరెడ్డి, హింగే శ్రీనివాస్, అల్లాడి శ్రీనివాస్ , లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## తిప్పాపూర్ పద్మశాలి యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పపురం శ్రీ మార్కండేయ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులుగా నాగుల వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు సంఘం ప్రధాన కార్యదర్శిగా లింగం రాకేష్ ,ఉపాధ్యక్షులు గా శీలం శ్రీనివాస్, రాపెల్లి సురేష్, కోశాధికారి గా గాజుల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు గా బండారి గంగాధర్, ముఖ్య సలహాదారులుగా నాగుల శ్రీనివాస్, నాగుల సత్యనా రాయణ, పెంట సత్యనారాయణ ,సహాయ కార్యదర్శిగా కాముని శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## కోనరావుపేటలో నిరుపయోగంగా బస్టాండ్

ప్రభాతవార్త కోనరావుపేట:



కోనరావుపేట బస్టాండ్ నిరుపయోగంగా మారింది బస్టాండ్ వద్ద బస్సులు ఆపకుండా అంబేద్కర్ ముందు ఆపడంతో విద్యార్థులు ప్రయాణి కులు అంబేద్కర్ ముందు చెట్ల కింద దుకాణ సముదాయాల వద్ద కూర్చుం టున్నారు. ఆర్టీసీ అధికారులకు గ్రామస్తులు ఎన్ని మార్లు విన్నవించుకున్న బస్సులు మాత్రం బస్టాండ్ ముందు నిలబడం లేదు అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఆర్టీసీ అధికారులు బస్టాండ్ ముందు బస్సులు నిలిపేలా ఆర్టీసీ డ్రైవర్లకుఆదేశించాలని విద్యార్థులు గ్రామస్తులు ఆర్టీసీ అధికారులను కోరారు

# వెనెజులపై అమెరికా దూరక్రమణ

**-వెనెజులాలో 303 బిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వలే అమెరికా లక్ష్యం**
**-దేశ అధ్యక్షుడు మడురోను వెంటనే విడుదల చేయాలి**
**-తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ డిమాండ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

వెనెజులపై అమెరికా దూరక్రమణ చేస్తోందని, దీనికి ప్రధాన కారణం చమురు నిల్వలేనని తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆరోపించింది. వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మడురోను ఆయన నివాసం నుంచే అమెరికా సైన్యం శుక్రవారం రాత్రి నిర్బందించి తీసుకుపోవటంపై తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్ తీవ్రంగా ఖండిరచారు. మదురో తమ దేశంలో డ్రగ్స్ కార్టెల్స్ను నడుపుతూ అమెరికాలోకి అక్రమంగా మత్తు పదార్థాలను రవాణా చేస్తున్నారని ఆ దేశం ఎప్పటి నుండో ఆరోపిస్తోందని, అయితే, అసలు కారణం అది కాదని, వెనెజువెలాలో ఉన్న విస్తారమైన చమురు, గ్యాస్, బంగారం నిల్వలను దోచుకోవడానికే మదురోను గద్దె దింపిందని ప్రజా ఫ్రంట్ భావిస్తుందని, ప్రపంచంలో అత్యధిక చమురు నిల్వలు ఉన్న దేశాల్లో వెనెజుల ఒకటని, దేశంలో 19 బిలియన్ బ్యారేళ్ళ చమురు ఉందని అంఛనా అని, సహజవాయువు కూడా అదే స్థాయిలో ఉందని, బంగారం, ఇతర విలువైన ఖనిజాలకు కూడా వెనెజులా కేంద్రంగా ఉందని, అయితే, అంతర్జాతీయ ఆంక్షల కారణంగా వాటిని భారీగా వెలికితీయలేకపోయిందని తెలిపారు. వెనెజునెలాలో వామపక్ష నాయక్కుడెన హ్యూగో చావెజ్ 1988 ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలిచి, 1999లో అధికారంలోకి రాగానే ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్న పరిశ్రమలను జాతీయం చేశారని, అందులో అమెరికా, యూరప్ దేశాలకు చెందిన చమురు కంపెనీలు అధికంగా ఉన్నాయని, దీంతో అగ్ర హించిన అమెరికా దేశంపై కఠిన ఆంక్షలు విధించిందన్నారు. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడు అయ్యాక ఇది మరింత తీవ్రమైందని, మదురోను అధికారం నుంచి దింపేసి తన కీలుబొమ్మలాంటి పాలకులను అక్కడ ఉంచి ఆ దేశంలోని వసరులను దక్కించుకోవాలనేది ఆమెరికా ప్రణాళికని పేర్కొన్నారు. ట్రంప్ తోపాటు అమెరికా ఉపాధ్యక్షుడు బేడీ వాన్స్ శనివారం చేసిన ప్రకటనలు అందుకు ఊతమిచ్చేలాగానే ఉన్నాయని, వెనెజువెలా తదువరి పాలకుడిని తానే నిర్ణయిస్తానని, అక్కడ న్యాయబద్ధమైన ప్రభుత్వం ఏర్పడేవరకు తామే స్వయంగా వెనెజువెలాను పాలిస్తామని ప్రకటించాడని, ఇది ముమ్మాటికీ దురాక్రమణ చర్యనేనని, ఆ దేశ సార్వభౌమాధికారంపై దాడి గానే మేము భావిస్తున్నామని పేర్కొన్నారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వెనుజూల ప్రజలు చేస్తున్న పోరాటానికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ తరుపున సంపూర్ణ సంఫీభావం ప్రకటించారు. వెంటనే నికోలాస్ మధురోను అమెరికా సైన్యం వెనుజులా దేశంలో విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు.




## మృతురాలి కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

**-25 కేజీల బియ్యం అందజేత**

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన విష్ణుభక్తుల సుమతి గత 10 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ మేరకు ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ నక్క రాజేశ్వరీ రాజయ్య పరామర్శించారు. ఆమె చిత్ర పటానికి పూలు వేసి, నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి 25కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంథని కుమార్, విష్ణుభక్తుల జగన్ తదితరులున్నారు.

## రిటైర్డ్ ఆర్మీ జవాన్ సన్మానించిన సర్పంచ్ సతీష్

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రానికి చెందిన గొర్ల కుమారస్వామి ఆర్మీ లో 17సంవత్సరాలు జవాన్ గా పనిచేసి పదవీ విరమణ పొంది ఆదివారం పుట్టినఊరికి వస్తున్న సందర్భంగా గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ తోపాటు పాలకవర్గ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి ప్రధాన రహదారుల వెంట ర్యాలీ తీశారు అనంతరం రిటైర్డ్ ఆర్మీ జవాన్ గొర్ల కుమారస్వామి కి గణ సన్మానం చేసి జ్ఞాపికను బహుకరించారు ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ రిటైర్మెంట్ తర్వాత మన ఓదెల యువతకు అలాగే గ్రామానికి మీ సేవలు ఎంతో అవసరం అని గ్రామం లోని యువకులు పోలీసు అలాగే ఆర్మీ ఉద్యోగాలకోసం ఫిజికల్ ట్రైనింగ్ ఇవ్వాలని కోరారు గ్రామంలోని చాలా మంది యువకులను జవాన్లు గా తీర్చి దిద్దాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్ వార్డు సభ్యులు రాపల్లి రాజయ్య గొర్ల శ్రీనివాస్ రాచర్ల అశోక్ బుద్దె తిరుమల రవి తో పాటు ఇతర సభ్యులు గ్రామ పెద్దలు యువకులు కుటుంబసభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## వాహనాల కాంట్రాక్టుల డ్రా

**వాహనాల కేటాయింపుకు దరఖాస్తుల ఎంపిక**

**సాంకేతిక పరిశీలనకు దరఖాస్తులు**

గోదావరిఖని, ప్రభాతవార్త:




రామగుండం ఏరియా-ఒకటి పరిధిలోని బహిర్గత గనులు, విభాగాల్లో విని యోగించేందుకు అద్దె ప్రాతి పదికన వాహనాల నిర్వహణకు సంబంధించి డ్రా ప్రక్రియను శనివారం నిర్వహించారు. ఈ విషయాన్ని ప్రజా సంబంధాల విభాగం ఆర్జీ-ఒకటి ఏరియా ఒక ప్రకటనలో వెల్లడించింది. వాహనాల నిర్వహణకు సంబంధించి జారీ చేసిన విచారణ ప్రకారం పెద్ద సంఖ్యలో దరఖాస్తులు అమ్ముడవగా, వాటిలో అధిక భాగం స్వీకరించబడినట్లు అధికారులు తెలిపారు. ఉదయం ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన డ్రా ద్వారా వాహనాల కాంట్రాక్టుల కేటాయింపుకు ప్రధాన దరఖాస్తుదారులను, అదనంగా నిల్వ జాబితాలో ఉండే దరఖాస్తుదారులను ఎంపిక చేశారు. డ్రా ద్వారా ఎంపికైన దరఖాస్తులను సాంకేతిక పరిశీలనకు పంపించనున్నట్లు తెలిపారు. సాంకేతిక అర్హతలు పూర్తిగా సరిపోతేనే తుది విజేతలుగా ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు విభాగం, ఆర్థిక విభాగం, విద్యుత్-యంత్ర విభాగాల అధికారులు, ప్రధాన కార్యాలయ సిబ్బంది, వాహన యజమానులు, భద్రతా సిబ్బంది, భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యత కలిగి ఉండాలి

గోదావరిఖని ,ప్రభాతవార్త:



లఘు చిత్ర నిర్మాతలు, దర్శకులు వ్యక్తిగత నియంత్రణతోపాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని పలువురు పేర్కొన్నారు. నిరీక్షణ ఆర్ట్స్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో నిర్మించిన ఖిఅబ్బా!..మీరేది క్లారిటీగా చెప్పరా?ఖి అనే హాస్య లఘుచిత్రాన్ని శనివారం గోదావరిఖని నిరీక్షణ న్యూస్ కార్యాలయంలో సీనియర్ పాత్రికేయులు దయానంద్ గాంధీ, గోదావరి కళాసంఘాల సమాఖ్య గౌరవ సలహాదారులు కాసిపాక రాజమౌళి, సీనియర్ కళాకారులు సిరిపురం శ్రీనివాస్ అతిధులుగా హాజరై చిత్రాన్ని డిజిటల్ గా రిలీజ్ చేసి, నిరీక్షణ న్యూస్ యూట్యూబ్ ఛానల్ లో అప్లోడ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ హాస్య లఘుచిత్రం ఎలాంటి అశ్లీలత లేకుండా ఎంతో నవ్వించిందన్నారు. ఈ లఘుచిత్రంలో నటించిన శ్రీచంద్ పేరబత్తిన, శాంతి నిరీక్షణ, జాన్ ఈవెన్ మంచి హాస్యాన్ని పండించారన్నారు. దర్శకుడు చంద్రపాల్ గతంలోలాగానే మంచి హాస్య లఘుచిత్రాన్ని అందించారని అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో లఘుచిత్రంలో లీడ్ రోల్ చేసిన నటి శాంతి నిరీక్షణ, మేజిక్ రాజా, చంద్రపాల్, బెన్ని, లెన్ని తదితరులు పాల్గొన్నారు.

**ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రసాయన ఫ్యాక్టరీలు తెస్తే**

# ప్రభుత్వంపై ఎంతటి పోరాటంకైనా సిద్ధం

**బిజెపి మండల అధ్యక్షుడు**

**కొండు లక్ష్మణ్**

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామం మేడిపల్లి శివారులో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రసాయన ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తే ప్రభుత్వం పై ఎంతటి పోరాటానికైనా సిద్ధమని రామగిరి మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మేడిపల్లి శివారులో సుమారు 220 ఎకరాల భూమిని సేకరించడం తోపాటు సంతకాల సేకరణ పూర్తిస్థాయిలో జరగడంతో అధికారులు రైతులకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నారని మొదట వేసంగి పంటకు అనుమతి ఇచ్చి ఇప్పుడు తీరా రైతులు పొలాలు సాగు చేసిన తర్వాత ఈ భూముల్లో ఎలాంటి పంటలు వేయకూడదని వేసినచో నష్టపరిహారం చెల్లించబడదని అధికారులు నోటిఫికేషన్ విడుదల చేయడమేంటని ఆయన మండిపడ్డారు. రైతులకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేర్చకపోయినా ఈ భూముల్లో రసాయన కర్మ గారాలు తీసుకొచ్చిన మళ్లీ తప్పక ఉద్యమిస్తామన్నారు. ఒకపక్క సింగరేణి కాలుష్య కోరాలతో విషం చిమ్ముతుంటే ఇప్పుడు ఇంకో పక్క ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రసాయన ఖర్మగారాలు తీసుకువచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఎంతటి పోరాటనికైనా సిద్ధమనీ ఇప్పటి వరకు ఈ భూముల్లో ఏ కంపెనీలు వస్తాయని అధికారులు వెల్లడిం చపోవడంలో రహస్యమేంటని కేవలం డబ్బులు దన్నుకునేందుకే ఈ భూ సేకరణ చేస్తున్నారా అని అయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే రైతు లకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాలని ఆయన అధికారులను కోరారు.

## సర్పంచ్ స్వగృహంలో అయ్యప్ప పూజ

రామగిరి, ప్రభాతవార్త:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు గృహంలో ఆదివారం అయ్యప్ప పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప దీక్షాపరులకు బిక్ష ఏర్పాటు చేశారు. అయ్యప్పదీక్షాపరులకు శబరి దర్శనంలో భాగంగా దారి ఖర్చులకు సర్పంచ్ ప్రతిమ రూ.5016లు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో బీరుకురి దత్తుప్రసాద్ రావు ప్రవీణ, కొప్పుల రవీందర్ రావు అనిత, పల్లె అమర, పల్లె తిరుమల రావు మంజుల, కందుకురి అవినాష్ సాధ్వీక తదితరులున్నారు.



# ఇచ్చిన హామీలు నెరవేర్చుతూ ముందుకు

## సర్పంచ్‌తో పాటు పాలకవర్గాన్ని అభినందిస్తున్న గ్రామస్తులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ గ్రామ ప్రజల చే శభాష్ అనిపించుకుంటున్నారు లోత్తునుర్ గ్రామ సర్పంచ్ ఆకుల సుమన్ గౌడ్ మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం. మండలంలోని లోత్తునూరు గ్రామంలో కోతుల బెడదతో పాటు నీటి సమస్య తీవ్రంగా ఉండటం పైపులు పగిలి నీరు వృధా పోతుండటంతో గ్రామంలోని ప్రజలు ఇబ్బంది పడ్డారు .ఎన్నికల సమయంలో గడపగడపకు వెళ్లి ప్రచ్నార నిర్వహించే క్రమంలో కోతుల వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కోతులు తరలించే ఏర్పాటు చేయాలని విన్నవించారు.అలాగే గ్రామం లో చెరువు కట్ట దగ్గర,కచ్చీర్ వాడ, మేన్ రోడ్ గౌండ్ల వాడలో నీరు వృధా అవుతుండడం గ్రామప్రజలకు అవసరాలకు నీరు అందకపోవడంతో గత కొంతకాలంగా అధికారులు పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎన్నికల సమయంలో తెలపటంతో సమస్యలు పరిష్కరిస్తానని సుమన్ గౌడ్ హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీ మేరకు గత వారం రోజుల క్రితం సుమారు వంద వానరాలను పట్టుకొని అటవీ ప్రాంతానికి తరలించారు. ఆదివారం రోజున పగిలిన పైపులైన్లను మరమ్మతులు చేపించి నీటిని పునరుద్ధరించారు. దీంతో గ్రామస్తులు సర్పంచ్ ఆకుల సుమన్ గౌడ్ తో పాలక వర్గాన్ని శభాష్ అంటూ అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ ఆకుల సుమన్ గౌడ్, ఉప





సర్పంచ్ ఒరగంటి మల్లేష్, మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## వాసవి మాత ఆలయ కమిటి చైర్మన్‌గా వెంకటరమణ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘ భవనం లో ఆదివారం సన్నఘ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.అనంతరం సంఘ సభ్యుల సమక్షం లో వాసవి మాత ఆలయ కమిటి చైర్మన్‌గా చాడ వెంకట రమణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ వాసవి కు సేవ చేసే అవకాశం లభించటం అదృష్టంగా భావిస్తున్నా న న్నారు.సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ,పట్టణ అధ్యక్షులు కాసం రాజశేఖర్,అనంతుల భూమయ్య,మాజీ అధ్యక్షులు బొల్లం రమేష్,చాడ సత్తయ్య,సభ్యులు దొంతుల రాజేశం,ఎర్ర సంపత్, వెలిచాల బుచ్చయ్య,పల్లేర్ల గంగాధర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్న సుజాత

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని గోవిందుపల్లి ఎంపీ యుపిఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఎన్ సుజాత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలుఅవార్డు అందుకున్నారు. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఐ డి ఓ సి భవన్ లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ యుగంధర్, ఉపాధ్యాయులు స్వప్న, సుప్రజ లు అభినందించారు. హెచ్ఎం యుగంధర్ మాట్లాడుతూ మండలం నుండి తమ పాఠశాల ఉపాధ్యాయురాలు అవార్డు పొందడం గర్వకారణం అని అలాగే సంవత్సర కాలంలో గోవింద పల్లి పాఠశాలలోని ఉపాధ్యాయులు మూడు అవార్డులు అందుకోవటం జరిగిందని పాఠశాల లోని ఉపాధ్యాయుల పనితీరుకు నిదర్శనమన్నారు.

## సనుగులలో మద్యపాన నిషేధం

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి మండలం సనుగుల గ్రామంలో మద్యపాన నిషేధం విధించారు, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నాగరాజు ఉపాధ్యక్షులు సుదర్శన్ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆదివారం సమావేశమై గ్రామంలో మద్యాన్ని విక్రయించకుండా తీర్మానం చేశారు, ఎవరైనా గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా మద్యాన్ని విక్రయిస్తే 50 వేల వరకు జరిమాన విధించడం జరుగుతుందని వీడీసీలో తీర్మానం చేశారు.

## మల్లికార్జున స్వామి సన్నిధిలో మాజీ జెడ్పిటిసి

చందుర్తి ప్రభాతవార్త:



కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారిని చందుర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు, కొమురవెల్లి ఆలయ అర్చ కులు మాజీ జెడ్పిటిసి కి సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి సన్మానిం చారు, ఈ కార్యక్రమంలో జోగాపూర్ ఉపసర్పంచ్ గంట మల్లేశం నాయ కులు నాగరాజు గౌడ్ ఉన్నారు.

## కనగర్తి సర్పంచ్‌కి ఘన సన్మానం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండలంలోని కనగార్తి గ్రామానికి చెందిన మల్యాల స్వామిదాసును ఘనంగా సన్మానం చేశారు. ఆదివారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణ లో సర్పంచ్ స్వామిదాస్ ను చిన్ననాటి స్నేహితులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. 1991, 92 పదో తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు అభినందించారు.

# ధర్మపురి వార్త

## కమలాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి మండలం, కమలాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కుమ్మరి తిరుపతి, పాలకవర్గం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ధర్మపురికి చెందిన శ్రీ సాయి నరసింహ హాస్పిటల్ వైద్యుల సహకారంతో నిర్వహించిన ఇట్టి వైద్య శిబిరంలో ఆస్పత్రి వైద్యులు శనిగరపు రాకేష్, జి హర్షిల్ లు 250 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మామిడాల రవీందర్, సెక్రటరీ సర్జారావు, లయన్స్ క్లబ్ బాధ్యులు రాపర్తి నరసయ్య, గట్ల శ్రీనివాస్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## నృసింహాలయ ఆదాయం రూ.2.77 లక్షలు

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి ఆదివారం రూ.2,77,959 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం ఈవో శ్రీనివాస్ తెలిపారు.దర్శన టికెట్ల ద్వారా రూ.1,51,482, ప్రసాదాల ద్వారా రూ.1,01,890, అన్నదానం ద్వారా రూ.24,587 లభించినట్లు ఈవో తెలిపారు.

## నూతన పాలకవర్గాలకు సన్మానం

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలంలో రామన్నపేట, చందుర్తి గ్రామపంచాయతీ పాలకవర్గాలను ఆదివారం రాత్రి సాధు సజ్జన భజన మండలి, అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, చందుర్తి సర్పంచి పులి సత్యం గౌడ్, రామన్నపేట సర్పంచి పోతరాజు భారతి నగేష్, ఉప సర్పంచ్ లు వేణు,క్రాంతిలతోపాటు వార్డు సభ్యులను శా లువలతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు, సాధు సజ్జన భజనమండల సభ్యులు పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న ఆలయంలో టెండర్లు రద్దు

ఓదెల, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా లోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానంలో మంగళవారం నిర్వహించవలసిన వివిధ రకాల సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలములు అనివార్య కారణాల వలన నిలిపి వేసినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి బి సదయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఆలయ పరిపాలనా కారణాలు, అనివార్య పరిస్థితుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు బహిరంగ వేలములను తిరిగి నిర్వహించేందుకు సంబంధిత అధికారులతో చర్చలు జరిపి, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అనంతరం తేదీలను నిర్ణయించి ప్రకటన ద్వారా ప్రజలకు తెలుపుతామని ఆలయ ఈవో సదయ్య తెలిపారు

# ఘనంగా జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ ఖోఖో ఎంపిక పోటీలు

**-క్రీడలు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి**

**-క్రీడా రంగంలోనూ ఉజ్వల భవిష్యత్**


పెద్దపల్లి, ప్రభాతవార్త:





పెద్దపల్లి జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలం నిమ్మనపల్లిలోని పల్లవి పాఠశాల ప్రాంగణంలో పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి సహకారంతో జిల్లా స్థాయి ఖోఖో ఎంపిక పోటీలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కృష్ణయ్య, జిల్లా ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి వేల్పుల కుమార్, పేట అధ్యక్షులు వేల్పుల సురేందర్, ప్రిన్సిపల్ జరీనా ఖాన్ హాజరై క్రీడా జ్యోతి ప్రజ్వలన చేసి, ఒలంపిక్ పతాకాన్ని ఆవిష్కరించి, పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ క్రీడలు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, క్రీడా రంగంలోనూ ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఆ దిశగా నైపుణ్యం గల క్రీడాకారులు ముందుకు సాగాలని, తల్లిదండ్రులు కూడా వారిని ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మంచి ప్రదర్శనతో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. కాగా వివిధ పాఠశాలల నుంచి 250 మంది సబ్ జూనియర్ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలో పాల్గొన్న క్రీడాకారులకు పాఠశాల యజమాన్యం భోజన వసతి కల్పించారు. పోటీలను న్యాయనిర్ణేతలు పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించడంతో క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. క్రీడా ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను వీక్షంచి క్రీడాకారులను ప్రోత్సహించారు. జిల్లా స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీల నిర్వహణ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని మరింత పెంపొందిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖో ఖో ఇండియా ప్లేయర్ గెల్లు మధుకర్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు షఫీ, సంధ్య, భాస్కర్, పాఠశాల ఇంచార్జ్ శ్వేత, సరిత, ఉమాదేవి, అనిల్, శ్రీనివాస్, ఇమ్రాన్, అశోక్, తిరుపతి, సీనియర్ క్రీడాకారులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# టవర్ ఉన్నా..సిగ్నల్ సున్నా





వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

- హన్మాజీపేటలో అలంకారప్రాయంగా సెల్ ఫోన్ టవర్లు
- అంతంత మాత్రంగానే ఎయిర్ టెల్, జియో సిగ్నల్స్
- బీఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ అయితే .. మరీ అధ్వానం
- ఎన్నో ఏళ్లుగా పనిచేయని బీఎస్ఎన్ఎల్ జనరేటర్
- 4జీ సేవలు అందక నరకం చూస్తున్న వినియోగదారులు
- డిజిటల్ చెల్లింపులు ఆగిపోవడంతో వ్యాపారుల అవస్థలు
- టెలికాం అధికారులు స్పందించాలని గ్రామస్థుల వేడుకోలు

టెక్నాలజీ వేగంగా దూసుకెళ్తున్న ఈ రోజుల్లో, అనేక గ్రామాలు మాత్రం నేటికి సెల్ ఫోన్ సిగ్నల్స్ అందక, అందినా 4జి, 5జి సేవలకు దూరంగా మిగులుతున్నాయి. సెల్ టవర్లు గ్రామాల్లోనే ఉన్నా.. కనీసం వంద మీటర్ల దూరంలో కూడా సెల్ ఫోన్ సిగ్నల్స్ ఉండని పరిస్థితి. కరెంట్ పోతే సిగ్నల్స్ కట్ అన్న చందంగా సెల్ ఫోన్ టవర్లు పనిచేయడం, పల్లె ప్రజలకు శాపంగా మారుతుంది. ప్రభుత్వరంగ బీఎస్ఎన్ఎల్ తో పాటు, ఎయిర్ టెల్, జియో సిగ్నల్స్ అందక వినియోగదారులు నరకం చూస్తున్నారు. యూజర్ ఛార్జీలు ఇష్టారాజ్యంగా పెంచుతున్న సంస్థలు, వినియోగదారులకు మాత్రం నాణ్యమైన సేవలను అందించడంలో చేతులెత్తేస్తున్నాయి. దీంతో పల్లెల్లో సిగ్నల్స్ రాక, మొబైల్ డేటా సేవలు లేక, డిజిటల్ చెల్లింపులకు సంబంధించి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేటలో బీఎస్ఎన్ఎల్, ఎయిర్ టెల్, జియో సంస్థలకు చెందిన సెల్ ఫోన్ టవర్లు ఉన్నా.. సరైన సిగ్నల్స్ , మొబైల్ డేటా రాక హన్మాజీపేట తో పాటు, చుట్టుపక్కల గ్రామాల వినియోగదారులు నరకం చూస్తున్నారు రాజన్న సిరిసిల్లా జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజీపేట గ్రామంలో ఉన్న బీఎస్ఎన్ఎల్, ఎయిర్ టెల్, జియో సెల్ టవర్లు ఉన్నా.. వినియోగదారులకు అందని శాపంగా మారాయి. ఎప్పుడు సిగ్నల్ వస్తదో..ఎప్పుడో పోతుందో అన్నట్లుగా పనిచేస్తున్నాయి. ఒకవేళ సిగ్నల్ వచ్చినా మొబైల్ డేటా సేవలు ఉండవు. వీటన్నింటి మధ్య సెల్ ఫోన్ వినియోగం వినియోగదారులకు తీవ్ర ఇబ్బందిగా మారుతోంది. సిగ్నల్ రాకపోవడంతో, పాత రోజుల్లోని ల్యాండ్ ఫోన్ల మేలు అని వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు

### మూడు గ్రామాల ప్రజల అవస్థలు..

హన్మాజీపేట కేంద్రంగా ఉన్న మూడు సెల్ టవర్లతో హన్మాజీపేట, బొల్లారం, లింగంపల్లి, మల్లారం, మంగళపల్లి గ్రామాల్లో ఎక్కువగా బీఎస్ఎన్ఎల్, ఎయిర్ టెల్, జియో వినియోగదారులు అధికంగా ఉన్నారు. కానీ మూడు టవర్లు ఉన్నా కనీసం వంద మీటర్ల దూరంలో కూడా సిగ్నల్స్ సరిగా ఉండటం లేదని వినియోగదారులు ఆవేదన చెందుతున్నారు. కేవలం బహిరంగ ప్రదేశాల్లో తప్పా.. ఇంటిలో ఉంటే సిగ్నల్స్ అసలే రావడం లేదని చెబుతున్నారు. కేవలం మొబైల్ సిగ్నల్స్ మాత్రమే ఉంటాయని, డేటా సేవలు రావని వాపోతున్నారు. ఈ విషయంపై ఎయిర్ టెల్, జియో, బీఎస్ఎన్ఎల్ సంస్థల కస్టమర్ కేర్ కు ఎన్నిసార్లు చెప్పినా, ఫలితం లేదని అంటున్నారు. ఇక మొబైల్ డేటా సేవలు లేకపోవడంతో, డిజిటల్ లావాదేవిలు, వర్క్ ఫ్రం హోం చేసే వారు నరకం చూస్తున్నారు. మొబైల్ డేటా సేవలు సరిగా లేక పట్టణాలకే పరిమితమవుతున్నారు.

### బీఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ అస్సలు ఉండటం లేదు


**-సంకసాల శశాంక్, హన్మాజీపేట**



హన్మాజీపేటలో ఎన్నో ఏళ్ల క్రితం బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఉంది. కానీ ఎక్కడా సరైన సిగ్నల్ రాదు. వచ్చిన 4జీ సేవలు అస్సలు రావు. కరెంట్ పోతే, సిగ్నల్ మొత్తం డ్రాప్ అవుతుంది. జనరేటర్ ఉన్నా అది పనిచేయదు. ఈ విషయంపై బీఎస్ఎన్ఎల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. కేవలం టవర్ చూడటానికి మాత్రమే తప్పా.. సిగ్నల్స్ మాత్రం రావు.

### డిజిటల్ లావేదివలకు ఇబ్బంది అవుతోంది

**– మహేష్, వ్యాపారి**



నేను రోజు చేసే వ్యాపారానికి సంబంధించిన చెల్లింపులు ఎక్కువగా యూపీఐ ద్వారానే జరుగుతున్నాయి. మొబైల్ డేటా పనిచేయక పోవడంతో, ఫోన్ పే, గూగుల్ పే వంటి యాప్స్ ద్వారా చెల్లింపులకు తీవ్ర ఇబ్బందిఅవుతోంది. దీంతో కస్టమర్ల రాక తగ్గింది. ఫోన్ కాల్స్ మాట్లాడు కోగలుగుతున్నాం కానీ, ఇంటర్నెట్ మాత్రం అస్సలు రావడం లేదు. 4జి, 5జి సిగ్నల్ చూపించినా బ్రౌజింగ్ అవ్వడం లేదు

### అధికారులు స్పందించాలి

**–జంకె మధు సర్పంచ్ హన్మాజీపేట**



గ్రామంతక్షణమే సంబంధిత బీఎస్ఎన్ఎల్, ఎయిర్ టెల్ జియో, అధికారులు స్పందించి హన్మాజిపేట గ్రామంలో ఉన్న సెల్ టవర్లను మెరుగుపరచాలి. బీఎస్ఎన్ఎల్ టవర్ పనితీరూ మరీ అద్వానంగా ఉంది. సిగ్నల్స్ వ్యవస్థను పకడ్బంధీగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలి. మొబైల్ డేటా సేవలను పటిష్ఠంగా అందించాలి.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

ప్రజలకు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు . ఆదివారం జిల్లా కేంద్రంలో



కంటి ఆసుపత్రి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి నిరుపేదలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సూర దేవరాజు , ఆకునూరి బాలరాజు, వైద్య శివప్రసాద్, ఎల్లే లక్షీ ్మనారాయణ, ఆడపు చంద్రకళ, ఆసుపత్రి నిర్వాహకులు నాగరాజు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలి

## - ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి ముప్పుగా పరిణమించే డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని సిర్సపల్లి గ్రామంలో సామాజికవేత్త సబ్బని వెంకట్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన



మాట్లాడుతూ సిఎం దృష్టికి ప్రజా సమస్యలు డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రతిపాదన రద్దుకు కృషి చేస్తానని కోదండరాం హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను తాను స్వయంగా చూశానని, అటువంటి దుస్థితి హుజురాబాద్‌కు రానీయకూడదని ఆయన అన్నారు. భూగర్భ జలాలు కలుషితమై, గాలి నాణ్యత దెబ్బతింటుందన్న ప్రజల ఆందోళన సమంజసమేనని ఆయన పేర్కొన్నారు. సామాజికవేత్త సబ్బని వెంకట్ మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ అనేది కేవలం భూముల ధరలకు సంబంధించిన సమస్య మాత్రమే కాదని, అది ప్రాణాలకు సంబంధించిన సమస్య అని హెచ్చరించారు. డంపింగ్ యార్డులో చెత్తను కాల్చడం వల్ల వెలువడే విష వాయువులతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. ఇది ఈ ప్రాంత ప్రజల జీవనానికి మరణశాసనం వంటిది అన్నారు. త్వరలోనే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతులతో కలిసి అఖిలపక్ష వేదికను ఏర్పాటు చేయనున్నట్లు వెంకట్ ప్రకటించారు. డంపింగ్ యార్డ్ పనుల కోసం వేస్తున్న టెండర్లకు కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రావడం లేదని న్యాయవాది ముక్కెర రాజు తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి చేపడుతున్న ఈ ప్రాజెక్టును ప్రభుత్వం పూర్తిగా విరమించుకునే వరకు తమ పోరాటం ఆగదని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

